K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 200, పేజీలు - 09
బుధవారం, అక్టోబర్ 18, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## అసంతృప్త కమిటీలు సైలెంట్

### - ఎన్నికల వేళ బీజేపీకి టెన్షన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. బీఆర్ఎస్ దూకుడు ప్రదర్శిస్తోంది. కాంగ్రెస్ కూడా జోరు పెంచుతోంది. ఇక ప్రత్యామ్నాయం తామే అంటున్న బీజేపీ మాత్రం వెనుకబడే ఉంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల కోసం ఆగమేఘాల మీద ఏర్పాటు చేసిన 14 కమిటీలు ఆశించినంత స్పీడ్‌గా పని చేయడం లేదు. పదిమంది సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, త్వరలో పార్టీ వీడతారని వార్తలు రావడంతో అసంతృప్త నేతలే చైర్మన్‌గా అధిష్టాన కమిటీలు ఏర్పాటు చేసింది. అయితే ఇందులో రెండు మూడు మినహా మిగిలిన కమిటీలు ఇప్పటివరకు పని మొదలుపెట్టలేదు. అభ్యర్థులను ఎంపిక చేయాల్సిన స్క్రీనింగ్ కమిటీ పని చేసినా చేయకున్నా రాష్ట్ర అధ్యక్షుడు, మరికొద్ది మంది సీనియర్ నేతలు దాదాపు 40 మంది పేర్లను షార్ట్ లిస్టు చేసి పార్టీ ఎలక్షన్ కమిటీకి పంపించారు. నేడో రేపో ఫస్ట్ లిస్టు రిలీజ్ కావచ్చని రాష్ట్ర నేతలు చెప్తున్న మాట.

#### ఆందోళనల కమిటీ సైలెంట్

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఆందోళనలు నిర్వహించే ఉద్దేశంతో స్టేట్ యూనిట్ విజయశాంతి నేతృత్వంలో ఎజిటేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఎలాంటి ఆందోళనకు ఈ కమిటీ ప్లానింగ్ చేయలేదు. సిటీలో ప్రవళిక ఆత్మహత్య ఘటనపై బీజేపీ సహా విపక్షాలన్నీ ప్రకటనలు చేసినా ఈ కమిటీ మాత్రం రోడ్డెక్కే కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదు. ఎన్నికల సమయంలో యూత్, విద్యార్థులు, నిరుద్యోగులను ఆకట్టుకునే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటు చేసినా కార్యాచరణ మాత్రం మొదలే కాలేదు.

#### చార్జిషీట్ కమిటీ అంతంతే

సర్కారు వైఫల్యం, పథకాల అమలు తీరు, ప్రజల సమస్యలు తదితరాలతో బీఆర్ఎస్‌ను ఎండగట్టాలని సీనియర్ నాయకుడు మురళీధర్‌రావు అధ్యక్షతన నలుగురితో కమిటీ ఏర్పాటైంది.

6లో ▶

## స్వలింగ వివాహాల చట్టబద్ధతపై తీర్పు

- ఆ నిర్ణయం పార్లమెంట్ అభీష్టానికే వదిలేసిన కోర్టు
- స్వలింగ వివాహల చట్టబద్ధత కోరుతూ పలు పిటిషన్లు
- కేంద్రం వాదనలతో ఏకీభవించని రాజ్యాంగ ధర్మాసనం
- జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు ఉంటుందని వ్యాఖ్య

6లో ▶



## నెక్స్ట్ ఏంటి.?

### పవన్ కల్యాణ్, నాదెండ్ల కీలక చర్చ




మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకపక్క తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన బెయిల్ కోసం చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయి. ఇక ఇదే సమయంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టి సారించి, భవిష్యత్తు కార్యాచరణ పై పార్టీ శ్రేణులతో చర్చిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,

6లో ▶

## క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

### - తెలుగు తమ్ముళ్లకు శుక్రవారం శుభవార్త.?

- స్కిల్ కేసులో ముగిసిన ఇరువైపుల వాదనలు
- అవసరమైతే కోర్టుకు లిఖితపూర్వక వాదనలు
- సమర్పిస్తామన్న చంద్రబాబు లాయర్
- విజ్ఞప్తిని మన్నించిన సుప్రీంకోర్టు ధర్మాసనం



అమరావతి / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) స్కిల్ డెలవప్‌మెంట్ కేసులో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసుకున్న పిటిషన్ పై విచారణ సుప్రీంకోర్టులో పూర్తయింది. తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. చంద్రబాబుకు ఈ సందర్భంగా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు లాయర్లు కోరారు. అయితే తాము మెయిన్ పిటిషన్ పై వాదనలు విన్నామని దానిపై తీర్పు వెల్లడిస్తామని ధర్మాసనం తెలిపింది. మధ్యంతర బెయిల్ పై నిర్ణయం తీసుకోలేమని పరోక్షంగా చెప్పినట్లయింది. దీంతో

6లో ▶

## మాది చేతల, చేనేతల ప్రభుత్వం

- సిరిసిల్ల బహిరంగ సభలో కేసీఆర్ వ్యాఖ్యలు - కేటీఆర్‌కు మంచి భవిష్యత్ ఉందన్న గులాబీ బాస్
- కేటీఆర్ సీఎం వార్తలపై హింట్ ఇచ్చారంటున్న శ్రేణులు





సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం నియోజకవర్గాల్లో పర్యటిస్తోన్న గుబాబీ బాస్ కేసీఆర్ మంగళవారం సిరిసిల్లలో నిర్వహించి ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సభలో ప్రసంగించిన కేసీఆర్ తనకు సిరిసిల్ల నియోజకవర్గానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముస్తాబాద్ మండలంలోని గూడూరు, పోత్గల్ గ్రామాల పరిస్థితులు, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి వెళ్తున్న



సందర్భంలో ఆత్మహత్యల గురించి గోడలపై రాతలు చూసి హృదయం ద్రవించిందని రైతన్నలను, నేతన్నలకు ధైర్యం చెప్పిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. కాగా ఇప్పుడు అదే సిరిసిల్ల నియోజకవర్గానికి కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉండి వారి కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ఎగువ మానేరు నుంచి సిరిసిల్ల వరకు సజీవ జలధారగా పారుతున్న వాగులను చూసి సంబురమైందని కేసీఆర్ చెప్పుకొచ్చారు.

#### - బతుకమ్మ చీరల వెనుక ఉన్న లక్ష్యం ఇదీ

ఈ క్రమంలోనే కేటీఆర్‌ను పొగడనని చెప్పుకొచ్చిన కేసీఆర్ ఆయన్ని పొగిడితే తనను తాను పొగుడుకున్నట్టు అవుతుందని చెప్పుకొచ్చారు. అయితే సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కేటీఆర్ కృషి చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. కాగా చేనేత కార్మికులకు చేతి నిండా పని కల్పించేందుకు కావాల్సిన అన్ని రకాలుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కాగా బతుకమ్మ పండుగకు తెలంగాణ ఆడపడుచులకు ఇచ్చేందుకు బతుకమ్మ చీరలు అనే పథకాన్ని తీసుకొచ్చామని తెలిపిన కేసీఆర్ ఈ చీరలు కేవలం ఆడపడుచులకు

6లో ▶

## రాజకీయ వలసలన్నీ ఆ రెండు పార్టీల మధ్యేనేనా.?

- ఆన్ని పార్టీలలో టికెట్ రాని ఆశావాహుల్లో తీవ్ర అసంతృప్తి
- బుజ్జగింపుల్లో పార్టీల అధినాయకత్వం
- ఎన్నికల ముందు ఒక పార్టీ నుండి మరోపార్టీలోకి పెరిగిన వలసలు
- బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల మొదటి జాబిత విడుదలతో ఉవ్వెత్తున ఎగసి పడుతున్న అసంతృప్త జ్వాలలు
- ఒక పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తు మరో పార్టీతో రహస్య మంతనాలు జరపడం నాయకుల ద్వంద నీతి
-నియోజకవర్గస్థాయి నాయకులతో పాటు ద్వితియశ్రేణి నాయకులకు పెరిగిన డిమాండ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో, ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి రాజకీయ వలసలు జోరందుకున్నాయి. ఒక పార్టీలో టికెట్ ఆశించి భంగపడిన నేతలు వెంటనే మరో పార్టీలో చేరి కీలక హామీలు పొందుతున్నారు. ఇప్పటికే తెలంగాణ అధికార పార్టీ బీఆర్ఎస్ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్ 55 మంది అభ్యర్థులతో మొదటి విడత జాబితాను విడుదల చేసింది. ఇంకా పూర్తిస్థాయి జాబితాను విడుదల చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుండగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య రాజకీయ

6లో ▶

## బహుజన భరోసా

- మహిళలకు వాషింగ్ మెషిన్లు, సెల్ ఫోన్లు

- పది ప్రత్యేక పథకాలతో బీఎస్పీ మేనిఫెస్టో
- మహిళల కోసం వాషింగ్ మెషిన్లు, సెల్ ఫోన్లు
- నిరుపేదలకు ఎకరం భూమి అందజేయనున్న హామీ

6లో ▶



## జగన్‌కు బిగ్ రిలీఫ్

- కోడి కత్తి కేసుపై ఏపీ హైకోర్టు స్టే
- 8 వారాల పాటూ విచారణపై స్టే
- లోతైన దర్యాప్తు కోసం జగన్ పిటిషన్



అమరావతి (ప్రశ్న న్యూస్) కోడికత్తి కేసు మరో మలుపు తిరిగింది. విశాఖ ఎన్ఐఏ కోర్టులో జరుగుతున్న కేసు విచారణపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. 8 వారాలపాటు విచారణ నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కోడికత్తి కేసులో సీఎం వైఎస్ జగన్ దాఖలు చేసిన

6లో ▶

## చరిత్ర సృష్టించిన పుష్పరాజ్

- అల్లు అర్జున్ జాతీయ పురస్కారం
- జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు ప్రదానం
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల కార్యక్రమంలో ఉత్తమ నటుడుగా అవార్డ్ అందుకున్నారు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా జరుగుతున్న ఈ అవార్డుల కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా

6లో ▶

## రేవంత్ రెడ్డి 'గ్యారెంటీ' హామీ

- రేవంత్ రెడ్డిని కలిసిన నాంపల్లికి చెందిన దివ్యాంగురాలు రజిని
- డిసెంబర్ 9న ప్రమాణ స్వీకారం రోజునే ఉద్యోగం ఇస్తామని హామీ
- స్వయంగా గ్యారెంటీ కార్డు రాసిచ్చిన రేవంత్ రెడ్డి

6లో ▶



## ఎమ్మెల్యే ప్రగతినగర్ డంపింగ్, గ్రేవ్‌యార్డ్ హామీ ఏమైంది: బిజెపి



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతినగర్ నందు గత దశాబ్ద కాలంపైగా గ్రామ ప్రజలకు డంపింగ్ యార్డ్, వైకుంఠధామంగా ప్రగతి నగర్ చెరువును ఆనుకుని అభివృద్ధి చేయబడి ఉండేది. గ్రామపంచాయతీ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయడమే కాకుండా కార్పొరేషన్ ఏర్పాటు అయ్యాక కోటి రూపాయలు పైచిలుకు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగింది. కానీ హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని ఎక్సెల్ ప్రాపర్టీ సంస్థ డంపింగ్ యార్డ్ ను ధ్వంసం చేసి రియల్ ఎస్టేట్ చేయడానికి ప్రయత్నించగా, ప్రగతి నగర్ ప్రజాఆస్తి డంపింగ్, గ్రేవ్‌యార్డు కాపాడడం కోసం ఆగస్టు 22న మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఇతర బిజెపి నాయకులు నిజాంపేట బిజెపి యూనిట్‌తో కలిసి అడ్డుకోవడం జరిగింది. దీని పోరాట ఫలితంగా హడావుడిగా ఆగస్టు 30న ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ యాభై లక్షల రూపాయలతో వైకుంఠధామానికి రోడ్డు అని ప్రారంభించి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. కానీ ప్రజల ముందు హామీ ఇచ్చిన విధంగా ఐదు ఎకరాల స్థలము కలెక్టర్ నుండి ఇప్పటివరకు అధికారికంగా నోటిఫై చేసి ఉత్తర్వులు నిజాంపేట కార్పొరేషన్‌కు స్వాధీనం చేయకపోవడం నిరసిస్తూ, ప్రజలని మరోసారి ఎంఎల్ఏ మోసం చేస్తున్నారని, పూర్తి ఉత్తర్వులు ఇప్పించాకే ప్రగతి నగర్ వాసులను ఓట్లు అడగాలని మంగళవారం బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎక్సెల్ ప్రాపర్టీ, ఎంకేజిఆర్ ఎస్టేట్ కలిసి అనుమతులు లేకుండానే ప్లాట్లను /డంపింగ్ యార్డ్ భూమిని విక్రయిస్తున్నారని ఆరోపించారు. కావున తక్షణమే ప్రగతి నగర్ గ్రామానికి చెందిన ఐదు ఎకరాల డంపింగ్ /గ్రేవి యార్డ్ భూమిని నోట్ చేయించి కాంపౌండ్ వాల్ నిర్మించి, అభివృద్ధి చేయాలని, ఇప్పటికైనా నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజలను ఎమ్మెల్యే తప్పుడు హామీలతో మోసం చేస్తున్నారని గ్రహించాలని బీజేపీ నేతలు కోరారు. నిజాంపేట కార్పొరేషన్ ప్రజలను ఓట్లు అడిగే అర్హత బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వివేకానంద గౌడ్ కు లేదని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జాయింట్ కన్వీనర్ దాసి నాగరాజు, కార్పొరేషన్ సెక్రటరీలు శ్రీనివాస్ గుప్తా, అరుణ్ కుమార్, అజయ్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కోకన్వీనర్ విజయ్ కుమార్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, లడ్డు గౌడ్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు మైలవరం అశోక్, రమేష్, రంగరాజు, అంజి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రఘంట రూపంలో
# కనక దర్శనమిచ్చిన దుర్గమ్మ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి అవరణలో నిర్వహిస్తున్న దసరా దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు మంగళ వారం ఉదయం కనక దుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వేలాదిగా మాతలు, భక్తులతో అమ్మవారి మండపం కిటకిటలాడింది. సాయంత్రం పసుపు తో చేసిన హరిద్రాగణపతి ని భజ భజంత్రీల మధ్య ఎదుర్కొని హరిద్ర గణపతి అర్చనలో దీక్ష భవానీ లు , భక్తులు పాల్గొన్నారు అమ్మవారికి ఇష్టమైన వివిధ రంగుల గాజుల అలంకరణతో కనక దుర్గా అమ్మవారు విశేశంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు బిక్షగా అన్నప్రసాదం చేసినట్లు కనకదుర్గ కమిటీ సభ్యులు తెలిపారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భోగ శ్రావణి



సారంగాపూర్ (ప్రశ్న న్యూస్) సారంగాపూర్ మండల కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లె గ్రామంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవదుర్గ మాత సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణిఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు, సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## పొలాస సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ అదాలత్




జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల అర్బన్ మండల కేంద్రంలోని పొలాస సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ వినియోదారుల సమస్యల పరిష్కార వేదిక(సి జి ఆర్ ఎఫ్) నిర్వహించారు. టౌన్ 1 2 3 చలిగల్, పొలాస శిక్షలకు సంబంధించిన విద్యుత్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి జి ఆర్ ఎఫ్-2 చైర్ పర్సన్ ఈశ్వరయ్య, మెంబర్ టెక్నికల్ రామకృష్ణ వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

## బతుకమ్మ పండుగ సాంప్రదాయానికి ప్రతీక

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** తెలంగాణ పండుగలు సాంప్రదాయానికి ప్రతీక అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తో మహిళలు, యువతులు సాంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. మన పండుగలను పిల్లలకు తెలియజేస్తూ పండగల విశిష్టత చెప్పాలన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు వర్ధిల్లాలని కవితా ఆకాంక్షించారు. ఈ మహా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవితతో పాటు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ దావా వసంత, ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మహిళ ప్రజా ప్రతినిధులు, జాగృతి నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల కోసం ఎల్లవేళలా అందుబాటులో జిల్లా పోలీస్

- బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ,శాంతి భద్రతల దృష్ట్యా ప్రజలకు ఎల్లవేళలా జిల్లా పోలీసులు అందుబాటులో ఉంటారని ఎస్పీ వెల్లడించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా స్థితిగతులను గురించి, ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హకు ను వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్పీ అన్నారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామనీ, నేరాల నియంత్రణ కోసం కట్టుదిట్టమైన చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ ఉండదని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటానన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వ్యక్తులను రెచ్చగొట్టేవిధంగా పోస్టులు పెట్టరాదని, ఎవరైనాపై చర్యలకు పాల్పడితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎవరైనా ప్రలోభాల గురి చేసిన, భయభ్రాంతులకు గురి చేసిన జిల్లా పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం అందిస్తే వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మున్నా సైన్యం

- భవిష్యత్ బాగు కోసం యువత పనిచేయాలే
- బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**మంథని( ప్రశ్న న్యూస్)** భవిష్యత్ బాగు కోసమే యువత పని చేయాలని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం, మల్హర్, కాటారం మండలాలకు చెందిన సుమారు 150 మంది మున్నా సైన్యం యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం మంథనిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోచేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ఈ క్రమంలో గొప్పగా ఆలోచన చేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రేపటి తరాలకు మార్గదర్శకులుగా నిలిచే యువత నేటి సమాజంలోని వాస్తవ విషయాలపై చర్చించి ప్రజలకు అవగహన కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఓటరు చైతన్య రథం జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )100 శాతం ఓటింగ్ లక్ష్యం ,సాధారణ ఎన్నిక లో బాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయం ఓటరు చైతన్య రథం ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ జిల్లా లో రెండు నియోజక వర్గాల్లో ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందని .100 శాతం ఓటింగ్ లక్ష్యం గా ప్రచారం చేస్తుందని తెలిపారు."నేను కచ్చితంగా గా ఓటు వేస్తాను "అనే నినాదం తో ప్రజలు అందరూ ఓటింగ్ లో భాగస్వామ్యం కావాలని పిలపునిచ్చారు ,ఓటరు చైతన్య రథం జిల్లా లో 44 రోజుల గా అంటే తేదీ 17-10-2023 నుంచి 28- 11 - 2023 వరకు ప్రధాన కూడళ్లు,మార్కెట్స్, బస్ స్టాండ్ లు, జాతర లు ,షాపింగ్ మాల్స్, కాలనీ లో లో తండ ల లో ప్రచారం చేస్తుందని , తెలంగాణ సంస్కతిక శాఖ కళా కారులు అట పాట లతో ప్రజలకు చైతన్యం కల్గించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి మరియు అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ రమేష్,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డి పి ఆర్ ఓ ఏడు కొండలు ,కళా కారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డగా ఆదరించండి..!!

- అవకాశవాదులకు అవకాశం ఇవ్వదు
- మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి




**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో అవకాశవాదులకు అవకాశం ఇవ్వకుండా, ఆడబిడ్డగా ఆదరించి మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో హవేలిగన్పూర్ మండల పరిధిలోని ముత్తాయిపల్లి, నాగారం చిన్న శంకరంపేట మండల పరిధిలోని అంబాజీపేట గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 300 మంది మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ స్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసి న వారు పదవికాలంలో కూడా నియోజకవర్గాని గాలికి వదిలేశారని ఆరోపించారు. 13 ఏళ్ల పాటు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకోకుండా ఎన్నికల రాగానే కొడుకును తీసుకవస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ స్థితిగతులు తెలవని వారికి ఓటు వేస్తే నష్టపోతామన్నారు. అభివృద్ధిపాటు ప్రజాసంక్షేమానికి సమప్రధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కాకుండా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు ప్రాధాన్యత నిస్తుందని, అందులో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ప్రతి జిల్లాకు వైద్య కళాశాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 2 లక్షల వరకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుందని మరోసారి అధికారంలోకి వస్తే రూ. 15 లక్షల వరకు వైద్యం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇతర పార్టీలో నుంచి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, కొత్త, పాత అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, హవేలి గన్ పూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, హవేలీ ఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హామీలతో పేరిట పేదలకు దగా మోసం..!!

- నర్సాపూర్ ఉప సర్పంచ్ లు ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** 9 ఏళ్ల కాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా కొత్త హామీల పేరుతో ప్రజలను మోసం చేయడం విడ్డూరంగా ఉందని నర్సాపూర్ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు ఇవ్వలేనోడు, సన్నబియ్యం,కొత్త పెన్షన్లు 5000 ఇస్తామని ప్రజలను మోసం చేస్తూ ఓట్ల కోసమే హామీలు గుప్పిస్తున్నారని తెలిపారు.నాలుగున్నర సంవత్సరాల క్రితం ఋణమాఫీ చేస్తానని ఇప్పటికీ పూర్తిగా చేయలేదు. వడ్డీ భారం రైతులపై వేసినోడు మళ్ళీ నెరవేరుస్తాడు అన్న ఆలోచన ప్రజలు మానుకోవాలన్నారు.ఎరువుల ధరలు పెంచినోడు, ఉచితంగా ఎరువులు ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తా అని మోసం చేసినోడు,నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నోడు,కొత్త ఉద్యోగాలుఇస్తానని,ఉద్యోగులకు జీతాలు సరిగ్గా ఇవ్వకుండా ఆర్ డి సి, డి ఎ ఇస్తా అని మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజలకు ఉచిత హామీలు గుర్తించడంతో మభ్యపెట్టడమే తప్ప మరో ఆలోచన లేదని ఆరోపించారు. 9 సంవత్సరాలు జూట మాటలతో నమ్మించి మోసం చేసిరు మళ్లీ మోసపోకండి ఇచ్చిన హామీలే నెరవేరలేదు కొత్త హామీలతో వస్తున్నారు. జాగ్రత్త.పిడికిలి బిగించు నువ్వేంటో నిరూపించుకోమని తెలిపారు

## . పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని సత్కరించిన ఎమ్మెల్యే



**మంథని,( ప్రశ్న న్యూస్)** ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ కమిటీ ని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళ వారం తన క్యాంప్ కార్యాలయంలో సత్కరించారు. ఉపాధ్యక్షులు నూకల బానయ్య, తోట చంద్రయ్య జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుజనగామ నర్సింగ్ రావు,కుడుదుల వెంకన్న, సూర సమ్మయ్య, అదేపు రమేష్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులుఉదారి శంకర్, కోల నర్సాగౌడ్‌జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన గోశిక రాజేశం, వేల్పుల పోచం లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కారు దిగిన కార్పొరేటర్లు

- హఫీజ్ పేట్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతులు
- కండువా కప్పి ఆహ్వానించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** హఫీజ్ పేట్,మాదాపూర్ డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు వి. పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం కార్యకర్తలతో కలిసి జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయానికి భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానుల, అనుచరులతో భారీ ర్యాలీగా తరలి వెళ్ళి జగదీశ్వర్ గౌడ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీభవన్ కు తరలివెళ్లారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జగదీశ్వర్ గౌడ్ పూజిత దంపతులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా జగదీశ్వర్ గౌడ్ దంపతుల రాకతో శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగబోతుందని రేవంత్ రెడ్డి అన్నారు. హైటెక్ నియోజకవర్గం ఇక హస్తగతం కానుందని జోస్యం చెప్పారు.

## బి ఆర్ ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ఒక అద్భుతం

- పేదల పక్షపాతి కేసీఆర్
- కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు
- బి ఆర్ ఎస్ అభ్యర్థి పుట్ట మధు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని రాజగృహాలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానీఫేస్టోతో పాటు తన సొంత మ్యానీఫేస్టో కరపత్రాలను భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి మంగళ వారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో మోసపూరిత హమీలతో అక్కడి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా దేశంలో రాష్ట్రంలో బీసీలను, మున్నూరు కాపులను కాంగ్రెస్‌పార్టీ అణిచివేస్తుందని ఆయన తెలిపారు. 50ఏండ్ల పాటు కాంగ్రెస్‌పార్టీకి సేవ చేసిన పొన్నాల లక్ష్మయ్యను ఎంతగా అవమానించారో ప్రజలు, మున్నూరుకాపులు గమనించాలన్నారు. బీసీలు, మున్నూరు కాపులు రాజకీయంగాఎదిగితే నాటి నుంచి నేటి వరకు వారి ఎదుగుదలను అడ్డుకోవడమే కాంగ్రెస్ నైజంగా మారిపోయిందని, తనలాంటి వాళ్లు రాజకీయంగా ఎదిగితేఎన్ని కుట్రలు, కుతంత్రాలుచేస్తు రాజకీయ సమాధి చేసేందుకు ఎంతలాప్రయత్నాలు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీసీలు, మున్నూరు కాపులతో పాటు ఎస్సీ ఎస్టీలను కూడా రాజకీయంగా ఎదుగకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. మొన్నటి వరకు తనపై అంబండాలు, అబద్దపు ప్రచారాలుచేసిన కాంగ్రెస్సోళ్లు ఎన్నికలు రాగానే డబ్బు సంచులతో వచ్చి ఇక్కడ ఖర్చు చేస్తున్నారని, కర్ణాటకలో సంపాదించిన వందల కోట్లతో ఇక్కడ ఓటర్లనుప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో, దేశంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్నదే తమ ఆరాటమన్నారు. ఆనాడు అధికారంలో ఉండి ఏం చేయనోళ్లు ఈనాడు ఎన్నికలు వస్తున్నాయని మళ్లీ మాయమాటలు చెప్తున్నారని విమర్శించారు. ప్రజాసంక్షేమం, అభివృద్దిని ఆకాంక్షించే బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ పేద ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ఆమోదయోగ్యమైన ఎన్నికల మ్యానీఫేస్టోకు రూపకల్పన చేసి ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానీఫేస్టో ఎంతో అద్భుతమని, అందులో పొందుపర్చిన ప్రతిపథకం పేద ప్రజలకు అవసరమైనవమేనని ఆయన వివరించారు. రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా పథకం ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తుందని, తెల్లరేషన్‌కార్డు కల్గిన కుటుంబంలో ఎవరైన మరణిస్తే వారం రోజుల్లోగా రూ.5లక్షల బీమా అందించడం జరుగుతుందని అన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, వృద్దాప్య, వితంతు పింఛన్‌లు రూ.5వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.6వేలు పెంచడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా సౌభాగ్య లక్ష్మి పేరిట ప్రతి మహిళకు రూ.3వేలు, రూ.15లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు, అగ్రవర్ణాల్లో పేదలకు గురుకులపాఠశాలల ఏర్పాటులాంటి 16పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా దళితులకు అసైన్మెంట్ భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలనే ఆలోచన ఎంతో గొప్పదని, తద్వారా దళితులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీ మ్యానీఫేస్టోతో పాటు తాను సొంతంగా మరిన్న సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టానని, ఇప్పటికే ప్రకటించనట్లుగా ఉన్నత చదువులు చదువుకునే పేదింటి బిడ్డలకు హైదరాబాద్‌లో ఉచితంగా హస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తానని, పేదింటి ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు, గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు మంజూరీచేయించి తామే ఇంటినిర్మాణం చేసి గృహప్రవేశం చేస్తామని, ఇలాంటి మరిన్ని సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనేక ఏండ్లు మంథనిప్రజల ఓట్లతో గెలిచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల మ్యానీఫేస్టోనే ప్రకటించారే కానీ ఇక్కడి ప్రజల కోసం ఏం చేస్తారనే విషయం చెప్పడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానీఫేస్టోను ప్రకటిస్తే తమ పథకాలను కాపీ కొట్టారని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.పదేండ్ల పాటు అధికారంలో ఉండి రూ.200ల పింఛన్‌ను రూ.201 పెంచలేని కాంగ్రెస్‌పార్టీ ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌కంటే ఎక్కవ ఇస్తామంటేప్రజలు ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఆచరణలో సాధ్యం కాని పథకాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటేనని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మాత్రం ఆచరణలో సాధ్యమయ్యే పథకాలు మాత్రమే ప్రకటించి అమలు చేస్తారన్నారు. ఏనాడైన 24గంటల కరెంటు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి,షాధీముబాకర్, దళితబంధులాంటి పథకాల గురించి కలలోనైనా ఆలోచన చేసిండ్లా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వపరంగా తన సొంతంగా ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హమీ ఇచ్చారు. దేశం గర్వించే రీతిలో అనేక పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో సీఎం కేసీఆర్ నిలిచిపోయారని, రాబోయే రోజుల్లో కూడా అనేక పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి పాలన అందించేలా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వాదం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ మహాలక్ష్మి ఆలయంలోని భజనలో పాల్గొన్న శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్ )** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో జరుగుతున్న భజన కార్యక్రమంలో మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. భజనపరులు పాడుతున్న భక్తి గీతాలను ఆలకించి వారితో గొంతుకలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మహాలక్ష్మి దేవి ఎంతో మహిమాన్వితమైన శక్తి స్వరూపుని అన్నారు. పురాతనంగా ఈ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయ బద్ధంగా జరుపుకుంటుండడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు. అందుకొరకే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఆయన మొదటి పథకంగా శ్రీ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. ఆలయ కమిటీ అధ్యక్షురాలు మారుపాక చంద్రకళ రమేష్ లు ఆయనను శాలువాతో సత్కరించారు. ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్లు చొప్ప కట్ల హనుమంతు పెండ్రు రమాదేవి సురేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పేరవేణి లింగయ్య యాదవ్, వేల్పుల రాజు, ఇనుముల సతీష్, కుడుదుల వెంకన్న, గోటికారి కిషన్, ఆరెల్లి కిరణ్ కుమార్, లైసెట్టి రాజు,వెంటనే రాజు రవితేజ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని లో వలసల పర్వం కొనసాగుతోంది.మంథని మండలం ఎగ్లాస్ పూర్, గాజుల పల్లె, లక్కేపురం, చిన్న ఓదాల, అడవి సోమనపల్లి గ్రామాలకు చెందిన 40 మంది యువకులు, ముత్తారం మండలం సీతం పల్లె, ఖమ్మం పల్లి గ్రామాల నుండి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, యువకులు 50 మంది, శాత్రాజు పల్లె నుండి 50 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ సెక్రటరీ మాజీ మంత్రివర్యులు,మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని శాసనసభ్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# సిద్ధిపేట రుణం తీర్చుకోలేను

## - ఈ గడ్డతో అనుబంధమే సీఎంగా గెలిపించిందన్న కేసీఆర్





**సిద్దిపేట (ప్రశ్న న్యూస్)** సిద్ధిపేట స్ఫూర్తితోనే తాను ముందుకు సాగుతున్నట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ గడ్డతో అనుబంధమే తనను తెలంగాణ సీఎం అయ్యేంత ఎత్తుకు తీసుకెళ్లిందని చెప్పారు. సిద్ధిపేటలోని ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. ఇవాళ తెలంగాణ దేశమే ఆశ్చర్యపోయేలా అభివృద్ధి సాధించిందని, అలా పాలన సాగిస్తున్నామంటే అది సిద్ధిపేట గడ్డ తనకు అందించిన బలమేనని అన్నారు. ప్రతి సందర్భంలోనూ తనను విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని చెప్పారు.

### సిద్ధిపేట అందించిన స్ఫూర్తే

దేశమే ఆశ్చర్యపోయేలా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నానంటే అది సిద్ధిపేట అందించిన స్ఫూర్తే అని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ గడ్డ నాకు అందించిన బలమే తనను నడిపిస్తుందని, ఈ ఊరి పేరు వింటే నా జన్మభూమి గొప్పదనే భావన కలుగుతుందని అన్నారు. 'ఈ గడ్డ నన్ను పెంచి పెద్ద చేసింది. చదువు చెప్పింది. రాజకీయంగా నాకు జన్మనిచ్చింది. నన్ను తెలంగాణ ముఖ్యమంత్రిని చేసే స్థాయికి తీసుకెళ్లింది. ప్రతి సందర్భంలో నన్ను విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఎన్నటికీ తీర్చుకోలేను.' అని పేర్కొన్నారు. 'నా చిన్నతనంలో మా అమ్మకు ఆరోగ్యం దెబ్బతింటే ఆ ఊర్లో ఓ ముదిరాజ్ తల్లి నాకు చనుబాలు ఇచ్చింది. తనకు ఈ గడ్డతో అంతటి అనుబంధం ఉంది.' అంటూ కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు.

### మిషన్ భగీరథకు అదే పునాది

సిద్ధిపేట మంచినీళ్ల పథకమే, మిషన్ భగీరథ పథకానికి పునాది అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీటిని అందిస్తున్నామంటే దానికి కారణం సిద్ధిపేట స్ఫూర్తే అని చెప్పారు. ఈ ప్రాంతంలో కరువు వస్తే ట్యాంకర్లతో నీళ్లు తెప్పించామని గుర్తు చేశారు. ఆనాడే లోయర్ మానేరు డ్యామ్ నుంచి నీరు తెచ్చి జల జాతర చేసుకున్నామని వివరించారు.

### హరీష్.. ఆరడుగుల బుల్లెట్

తెలంగాణ ఉద్యమానికి పునాది వేసింది కూడా సిద్ధిపేట గడ్డమీదేనని సీఎం కేసీఆర్ తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం ఢిల్లీలో పోరాడాల్సి వచ్చినప్పుడు రాష్ట్రాన్ని విడిచి వెళ్లాల్సి వచ్చిందని, అప్పుడు కరీంనగర్ లో సమావేశమై కన్నీళ్లు పెట్టుకున్నట్లు గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఉప ఎన్నికలో ఆరడుగుల బుల్లెట్ హరీశ్ ను మీకు అప్పగిస్తే తాను ఊహించని దాని కన్నా ఎన్నో రెట్లు మెరుగ్గా పని చేశారని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమం, పథకం సిద్ధిపేటలో తీసుకొచ్చేందుకు హరీశ్ ఎంతో కృషి చేశారని కేసీఆర్ ప్రశంసించారు. తెలంగాణలో సిద్ధిపేటకు ప్రత్యేక స్థానం ఉందని, ఈసారి భారీ మెజార్టీతో హరీశ్ రావును గెలపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### సస్యశ్యామలం చేసుకున్నాం

సిద్ధిపేట ప్రాంతాన్ని ఇంతటి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని మంత్రి హరీశ్ రావు ప్రశంసించారు. దశాబ్దం క్రితం రాష్ట్రంలో కరువు తాండవించగా ప్రస్తుతం తెలంగాణ 10 రాష్ట్రాలకు అన్నం పెడుతుందన్నారు.

కేవలం మూడేళ్లలోనే కాళేశ్వరం పూర్తి చేసుకుని సిద్ధిపేటను సస్యశ్యామలం చేసుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇచ్చినా, కనీసం తాగడానికి నీళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## మహిళా కండక్టర్ ఆత్మహత్య



**రంగారెడ్డి** రాచకొండ పరిధి ఎల్బీనగర్ లోని ఆర్టీసీ మహిళ కండక్టర్ గంజి శ్రీ విద్య (48) ఆత్మహత్య చేసుకుంది. గత కొంతకాలంగా ఆమె బండ్లగూడ డిపోలో విధులు నిర్వహిస్తోంది. డిప్రెషన్ నేపథ్యంలో ఆమె ఈ నెల 12 న సస్పెన్షన్ గురైందని సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అధికారుల వేధింపుల కారణంగా గంజి శ్రీ మృతి చెందిందని ఆరోపిస్తూ బండ్లగూడ డిపో ముందు ఆర్టీసీ మహిళా కార్మికులు ఆందోళన కు దిగారు.

## భార్యను హతమార్చి భర్త ఆత్మహత్య



**రంగారెడ్డి** రాచకొండ పరిధి నాగోల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో తన భార్య(సంతోషి)ని భర్త రాములు దారుణం గా హత్య చేశాడు. తరువాత, అక్కడినుంచి వెల్లి సరూర్ నగర్ లో ఒక భవనం పై నుండి దూకి ఆత్మ హత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు

## ప్రైవేటు బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు

**తిరుపతి** తిరుపతి జిల్లా పెళ్ళాకూరు మండలం వడ్డీ పాలెం వద్ద మంగళవారం తెల్లవారుజామున ఒక ప్రైవేటు బస్సు బోల్తాపడింది. ఘటనలో బస్సులో ఉన్న 20 మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. బస్సు వైజాగ్ నుండి తిరుపతికి వస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో కొందరిని మెరుగైన చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## వైయస్సార్ టీపీ నుండి ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

**బెల్లంపల్లి** వైయస్సార్ తెలంగాణ పార్టీ బెల్లంపెల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాశి సతీష్ కుమార్ హైదరాబాద్ లోటస్పాండ్ లోని పార్టీ కార్యాలయంలో? ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రామ్ రెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ ఇంచార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కవితకు ఎమ్మెల్యే అభ్యర్థి కోసం దరఖాస్తు చేసుకున్నాడు ,సతీష్ కుమార్ ప్రస్తుతం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్ రాజగోపాల్ వజిత్ గంగాధర్ పద్మ దేవిలు పాల్గొన్నారు.

## పైసల ఆశ పెట్టారు ప్రాణాల మీదికి తెస్తున్నారు

- మీటింగ్లకు వృద్ధులను తరిస్తున్న చోటామోటా నాయకులు
- ఎండవేడికి ప్రజల ఒత్తిడికి అల్లాడిపోతున్న వృద్ధులు




సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) పట్టణంలో నీ మొదటి బైపాస్ లో ఏర్పాటు చేసిన కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో ప్రజలను సమీకరించారు. అందులో భాగంగా వృద్ధులకు కూడా డబ్బు ఆశ పెట్టి ఆహ్వానించారు. చేతగాని ముసలమ్మలు కూడా సభకు భారీగానే తరలివచ్చారు. జనాలు అధిక సంఖ్యలో హాజరవడతో పరిసర ప్రాంతాలు వేడి గాలితో ఊపిరాడని పరిస్థితి తలెత్తింది. చేతకాని ముసలమ్మలు తల్లడిల్లిపోయారు. ఆశకపోతే ప్రాణం బుక్కిరి బుక్కిరి అయ్యే పరిస్థితి తలెత్తడంతో తల్లడిల్లిన ముసలి తల్లిని పక్కనున్న వారు చేయి పట్టుకొని బస్సు వరకు నడిపించుకుంటా వెళ్లారు. మరోసారి ఇలాంటి సభలకు పోవద్దు ప్రాణల మీదికి



తెచ్చుకోవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు అంటేనే డబ్బులు పంచె పండగలు అందుకోసం కడుపు కోసం కుటుంబం కోసం వృద్ధుల సైతం ప్రాణాలు లెక్క చేయకుండా పార్టీల మీటింగ్లకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని చుట్టుపక్కల ప్రజలు కూడా పార్టీల మీటింగ్లకు తరలించే గల్లి లీడర్లు సైతం వృద్ధులకు డబ్బు ఆశ చూపించి వాళ్ళ ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని కోరుతున్నాము.

## రేవంత్ ను కలిసిన బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాబరావు రాథోడ్

**హైదరాబాద్** బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాబురావు రాథోడ్ మంగళవారం నాడు టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చారు. అయన కాంగ్రెస్ లో చేరేందుకు వచ్చి రేవంత్ను కలిసారు. బాబురావు రాథోడ్ సిట్టింగ్ స్థానానికి బీఆర్ఎస్ అధిష్టానం కోవ లక్ష్మి కి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో బీఆర్ఎస్ పై అసంతృప్తిగా ఉన్న బాబురావు రాథోడ్, చివరకు పార్టీ మారడానికి నిర్ణయించుకున్నారు.

## చందర్ రావును కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన ఉత్తమ్

**కోదాడ** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు ను ఎంపీ, మాజీ టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం నాడు కలిసారు. చందర్ రావును కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు.

# షిరిడి సాయి ఆలయ వార్షికోత్సవం..!

## ఘనంగా వేడుకలు నిర్వహించిన ఆలయకమిటీ



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)భద్రాద్రిజిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని వెంగన్నపాలెం గ్రామం దత్తనగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం నుంచే ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం భక్తులు అధికసంఖ్యలో హాజరై శ్రీ షిరిడి సాయిబాబాను దర్శించుకొని పూజలు చేశారు ఈ



వేడుకలలో భక్తులకు ఆలయకమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లేళ్ళ వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు మరియు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# అరికెపుడి గాంధీ కు హఠావో శేరిలింగంపల్లి కో బచావో

- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి
- అరికెపుడి ప్రవర్తనతో సొంత కార్పొరేటర్లే తిరుగుబాటు
-చివరకు మిగిలేది ముగ్గురు కార్పొరేటర్లు మాత్రమే
- ఆడబిడ్డ ఉసురు తగిలి ఈసారి ఓటమి ఖాయం
-ఎమ్మెల్యే గాంధీ కి మూడవ స్థానమే దిక్కు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆపద్ధర్మ ఎమ్మెల్యే గాంధీ పై ప్రజల తిరుగుబాటుతో పాటు ఆయన ప్రవర్తనకు విసుకుచెంది సొంత కార్పొరేటర్లే తిరుగుబాటు చేస్తున్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో 9 మంది కార్పొరేటర్లకు సీట్లు రాకుండా చేసి గెలవనియకుండా ప్రయత్నం చేసిన ఈ ఎమ్మెల్యే పై అదే పార్టీ కార్పొరేటర్ల తిరుగుబాటు మొదలైంది. చివరకు మిగిలేది ముగ్గురు కార్పొరేటర్లు మాత్రమే,ఇద్దరు బినామీ కార్పొరేటర్లు,ఒక బానిస కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పేరు చెబితే ఓట్లు వేసే పరిస్థితి లేదు.చందానగర్ డివిజన్ ఆడబిడ్డ ఉసురు తగిలి ఓటిమి ఖాయమని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు. ఇక ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యే గాంధీకి మూడవ స్థానమే దిక్కు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు అరికెపుడి గాంధీని చిత్తు చిత్తుగా ఓడించి ఇంటికి పంపించాలని ఆతృతగా ఎదురు చూస్తున్నారని అన్నారు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన

## బిఆర్ఎస్ యువజన నాయకులు యాబన్నగారి రవితేజ రెడ్డి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో యాబన్నగారి ఆగం రెడ్డి చంద్రమ్మ జ్ఞాపకార్థం కబడ్డీ ఆటను టిఆర్ఎస్ యువజన నాయకులు యావన్న గారి రవితేజ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాబన్నగారి ఆగం రెడ్డి ఆర్య సమాజ్ నాయకుడు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని ఆయన జ్ఞాపకార్థం తన గ్రామంలో క్రీడా పోటీలో నిర్వహించడం సంతోషంగా ఉందని గెలిచిన వారికి బహుమతులు కూడా అందజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జానయ్య కు నివాళులర్పించిన సోమేల



తుంగతుర్తి (ప్రశ్న న్యూస్)నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ శాలిగౌరారం మండలం ఇటుకులపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల జానయ్య అకాల మరణం చెందిన విషయం తెలిసి వారి గ్రామానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఘనంగా నివాళులర్పించిన తుంగతుర్తి స్థానిక పోరు బిడ్డ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మందుల సామేలు. ఈ కార్యక్రమంలో ఇటుకలపాడు గ్రామ సర్పంచ్ అల్లి సైదులు ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంతని నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ పై ఈసి కు ఫిర్యాదు చేసిన రాజేష్ నాయక్, ప్రసన్న





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) వైద్య ఆరోగ్య శాఖలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు, అధికార పార్టీ నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు బహిరంగ వేదికల్లో పలుమార్లు ప్రకటన చేసిన హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ అధికార పార్టీకి అనుకూలంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చినట్టు తమకు సమాచారం ఉందని ఆరోపిస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు రాజేష్ నాయక్, బీసీ నాయకురాలు ప్రసన్న ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు... గతంలో ఎన్హెచ్ఎం లో పనిచేసిన కాలంలో 20 కోట్ల 40 లక్షల నిధులు కాజేశారని విజిలెన్స్ నివేదిక ఇచ్చినప్పటికీ తన పలుకుబడితో జీవో నెంబర్ 90 ద్వారా రద్దు చేయించుకుని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన గడల శ్రీనివాస్ హెల్త్ డైరెక్టర్ గా తనకంటే ముందు దాదాపు 150 మంది సీనియర్లు అర్హత కలిగి ఉన్నప్పటికీ లాబీయింగ్ ద్వారా దాదాపు 6 సంవత్సరాల నుండి హెల్త్ డైరెక్టర్ గా కొనసాగుతూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ నేడు నేషనల్ హెల్త్ మిషన్ లో అదనపు కమిషనర్ గా బాధ్యతలు అప్పగించడం వెనక రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి తన ప్రభావంతో అధికార పార్టీకి సానుకూలంగా వ్యవహరించే విధంగా సిబ్బందిని సమయాత్తం చేస్తున్నారని, జీవో నెంబర్ 142పై జరుగుతున్న వ్యతిరేకతను సానుకూలంగా మలుచుకొని ఉద్యోగులను మభ్యపెట్టి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి సానుకూలంగా ఓటు వేయించే విధంగా పావులు కదుపుతున్నట్టు వారు ఆరోపణలు చేశారు. జిల్లా కలెక్టర్లను ఎస్పీలను పోలీసు కమిషనర్లతో కొందరు అధికారులను ఏ విధంగా అయితే ఎన్నికల సమయంలో విధుల నుండి తప్పించారో అదేవిధంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు ను కూడా విధులనుండి తప్పించి వైద్య ఉద్యోగులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని వారు ఈసి కి ఫిర్యాదు చేశారు. గతంలో అధికార టిఆర్ఎస్ పార్టీ నుండి కొత్తగూడెం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని దూర ప్రాంతాలలో ఉన్న ఉద్యోగులను డిప్యూటేషన్ పై కొత్తగూడెంకు తీసుకువచ్చి ఎన్నికల్లో తనకు అనుకూలంగా ఉండేలా ఒప్పందం చేసుకున్నారని అందుకే ఆయన్ని తప్పించి సీనియర్లకు అవకాశం కల్పించాలన్నారు.

# సచివాలయంలో బతుకమ్మ సంబరాలు





సెక్రటేరియట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ నూతన సచివాలయంలో మొదటి బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో తెలంగాణ సచివాలయం లోని అన్ని శాఖలలో పనిచేసే మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆడి పాడి సందడి చేసారు. ఈ బతుకమ్మ సంబరాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన మహిళలను అభినందిస్తు మళ్ళీ ఈ నెల19 వ తేది గురువారం నాడు సాయంత్రం 3 గంటలకు మళ్ళీ బతుకమ్మ సంబరాలను నిర్వహిచనున్నట్లు సచివాలయ ఉద్యోగుల సంఘం ఒక ప్రకటనలో తెలిపారు.

# నడిస్తేనే బండి లేకుంటే మా వద్దకి రండి



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లోనీ ఎలక్ట్రికల్ బైక్ ని ఒక్కినవా జపాన్ కంపెనీ బండి కామారెడ్డిలో ఖరీద్ చేయడం జరిగింది ఇప్పుడు నిజాంబాద్ పాంగ్ర దగ్గర ఉన్న సర్వీస్ సెంటర్ కు తీసుకెళ్తే రిపేరు చేశాము12 వేయిల బిల్లు వేశారు. అయిన రెండు రోజులకే ఇది నడకుండా మధ్యలోనే ఆగిపోయింది దానిని ఆటోలో తీసుకెళ్తున్నాడు షోరూమ్ అతనికి ఫోన్ చేస్తే నిజాంబాద్ అతను ఇప్పుడు షాపు బంద్ ఉంది అన్నాడు అయితే తాను ఒక ఆటో ధర్పల్లి నుంచి తెచ్చుకొని ఆటోలో వేసుకుని వెళ్తున్నాడు. ఇలాంటి సరిగా రిపేర్ చేయకుండా 12 వెయిల రూపాయలు బిల్లేసి మోసం చేయడం కరెట్టి కాదు అని బాధితుడు ఇలాంటి వారిని ఏమనలో అర్థం కాలేదు అని బైక్ ఓనర్ అంటున్నారు. బండికి సంబంధించిన సర్వీస్ సెంటర్లు ప్రతి మండలానికి ఒకటి పెట్టి వినియోగదారులకు రక్షణ కల్పించాలి. మనము ఈ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు వెహికల్ తోని మాత్రమే పని ఉంటది అలాంటిది ఈ బైకు రాత్రిపూట ఆగిపోతే ఎలా కాబట్టి వీరిపైన తగు చర్యలు తీసుకొని వినియోగదారులకి రక్షణ కల్పించాలని కోరుకుంటున్నాను.దీని పై జిల్లా కలెక్టర్కు కంప్లైంట్ ఇవ్వడం జరుగుతుంది ఇంకా ఆర్టీవో ఆఫీసర్లకు కూడా దీని పై కంప్లైంట్ చేయడం జరుగుతుంది. అని బాధితుడు వాపోతున్నారు

# ప్రవళిక తమ్ముడు కుమార్ వ్యాఖ్యలు

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) అక్క హాస్టల్ కు నా హాస్టల్ కు 5 నిముషాల దూరం ఉంటుంది. వారానికి మూడు నాలుగు సార్లు కలిసి మాట్లాడుకుంటాం. ముఖ్యంగా అక్క ప్రవళిక చనిపోవడానికి కారణం శివరామ్ అనే వ్యక్తి వేరే అమ్మాయి వల్ల పరిచయం అయ్యాడు. అప్పటినుండి అక్కకి ఇష్టం లేకపోయినా తనతో మాట్లాడడం, కాల్ చెయ్యడం, హాస్టల్ కి వచ్చి అందరి ముందు మాట్లాడమని ఇబ్బంది పెట్టడం వల్ల, అక్కకు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆఖరికి అమ్మకు, నాన్నకు , నాకు ఎవరికి చెప్పిన ఏమంటారో ఎం ప్రోబ్లం వస్తుందో ఇంట్లో అని చాలా డిప్రషన్ లోకి వెళ్ళిపోయి సూసైడ్ చేసుకుంది. ముఖ్యంగా అక్క చనిపోవడానికి కారణం హాస్టల్ దగ్గర చదువుకోవడానికి వెళ్ళినప్పుడు అక్కడ ఏడిపించడం, కాల్ చెయ్యడం, ఫ్రెండ్స్ ఫోన్ నుండి ఇలా వేరే వేరే నెంబర్స్ నుండి కాల్ చెయ్యడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో తెలియక సూసైడ్ చేసుకుంది. అక్కకి ఇప్పుడు న్యాయం జరగాలంటే శివ రామ్ ని ఎక్కడ ఉన్న పట్టుకుని తన అక్క చనిపోయిన్నట్టుగా ఉరి తీసి గాని ఎన్ కౌంటర్ గాని చేసి ప్రభుత్వం మాకు న్యాయం చెయ్యాలి. ప్రభుత్వం, కేసీఆర్ చేసారని చెప్తున్నారు కానీ వారు చెయ్యలేదు. గాని మాకు న్యాయం చెయ్యాలనుకుంటే వాడిని శిక్షించాలి. చాలా మంది మాఇంటికి వచ్చి ఏదో ఒకటి ఆడడం చెప్పడం చేస్తున్నారు. ఏ పార్టీ అవని మా దగ్గరకి రావద్దు.

# జేడీఎస్‌లో బీజేపీ కుంపటి..

## చీలిక దిశగా దేవెగౌడ పార్టీ

**బెంగళూరు :** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని జనతా దళ్ సెక్యులర్(జేడీఎస్) అధినేత హెచ్‌డీ దేవెగౌడ తీసుకొన్న నిర్ణయం ఆ పార్టీలో సంక్షోభం సృష్టించే అవకాశం కనిపిస్తున్నది. ఆ పార్టీ రెండుగా చీలిపోయే ప్రమాదం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో జేడీఎస్ చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కర్ణాటక రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సీఎం ఇబ్రహీం ఆ మేరకు సంకేతాలు ఇచ్చారు. కొంత మంది పార్టీ నేతలతో ఆయన సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో కలిసి వెళ్లొద్దని పార్టీ సుప్రీం దేవెగౌడను కోరారు. సెక్యులర్‌గా ఉన్న తన వర్గమే అసలైన జేడీఎస్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జేడీఎస్ కర్ణాటక అధ్యక్షుడిగా రాష్ట్రంలో పార్టీకి సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. తనకే అధికారం ఉంటుందని అన్నారు. 'వారు(దేవెగౌడ, కుమారస్వామి) బీజేపీతో వెళ్లాలనుకొంటే వెళ్లొచ్చు. తాము మాత్రం ఆ పని చేయలేం' అని వ్యాఖ్యానించిడం ప్రాధాన్యం సంతరించుకొన్నది. బీజేపీతో వెళ్లకూడదని తాము ఇప్పటికే నిర్ణయం తీసుకొన్నామన్నారు. తనతో చాలా మంది జేడీఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని పేర్కొన్న ఇబ్రహీం.. వారి పేర్లు చెప్పేందుకు మాత్రం తిరస్కరించారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో సమావేశం అవుతానని, భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తానని చెప్పారు.

**పార్టీని వీడుతున్న నేతలు** బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతో కలిసి వెళ్లకూడదని సమావేశంలో నిర్ణయం తీసుకొన్నామని, అదేవిధంగా కూటమిని ఆమోదించవద్దని దేవెగౌడను కోరుతామని ఇబ్రహీం పేర్కొన్నారు. బీజేపీతో పొత్తు ప్రకటన వల్ల కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో నేతలు పార్టీని వీడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామని, సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలను ఆ కమిటీ దేవెగౌడకు వివరిస్తుందని తెలిపారు.

# మేడ్చల్ లో నేడే సీఎం కెసిఆర్ బహిరంగ సభ

## సీఎం కేసీఆర్ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## 70 వేలకు పైగా జనసమీకరణ

## సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్): మేడ్చల్‌లో ఈరోజు నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు చేశారు. గుండ్లపోచంపల్లి సమీపంలో 50 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు మేడ్చల్ నియోజకవర్గం నుంచి 70 వేల పైచిలుకు జనసమీకరణ చేసేలా మంత్రి మల్లారెడ్డి ప్రణాళిక చేశారు. బహిరంగ సభస్థలి వద్ద వేదికను సిద్ధం చేస్తున్నారు. మైదానాన్ని చదను చేసి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకున్నారు.నియోజకవర్గం నుంచి భారీగా.. ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలను భారీ సంఖ్యలో తరలించే విధంగా మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. మండలాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి జనసమీకరణపై ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేసేలా 70 వేల పైచిలుకు జనసమీకరణ చేస్తున్నారు.





# జనరల్ బాడీ సమావేశంలో మాస్ వార్నింగ్,మంత్రి తలసాని

**కంటోన్మెంట్ లో గెలుపు కోసం స్టీరింగ్ కమిటీ**
**పాదయాత్రలో అందరు మమేకం కావాలని పిలుపు**
**ఎవరి వార్డ్ లో వారే పనిచేయాలని నిర్దేశం**
**పోలింగ్ స్టేషన్ లో అనుభవం ఉన్నవారికే ప్రాధాన్యత మంత్రి సూచన**
**అలకలు మెలికలు వద్దు కలిసి రావాలని హితవు**
**నియోజకవర్గంలో సానుభూతి సాయిన్నకు కొండంత,**
**ఆ కుటుంబానికి అండాదండ మనమే కావాలి**
**డబల్ ఘూటర్లను**
**సహించం,స్థిమితం లేనివాళ్ళపై వేటు తప్పదు**
**దేశంలో ఎక్కడ లేని పథకాలు తెలంగాణలోనే తలసాని**
**పార్టీలకు అతీతంగా డబుల్ బెడ్ రూమ్లను ప్రజలకు ఇచ్చాము**
**అభ్యర్థి లాస్య నందితను గెలిపించి కెసిఆర్కు గిఫ్ట్ ఇద్దాం**




కంటోన్మెంట్(ప్రశ్న న్యూస్ ) సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ను చూసి రాష్ట్ర ప్రజలు మూడో సారి హ్యాట్రిక్ విజయం ఖాయమని మంగళ వారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో జనరల్ బాడి సమావేశం బాలం రాయి లో ఉన్న "లీ రాయల్ ప్యాలెస్లో పశు సంవర్ధక, సినిమాటోగ్రాఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.కంటోన్మెంట్ గడ్డ బిఆరెఎస్ అడ్డా అంటు గతంలో చేసిన వ్యాఖ్యలు స్థానిక భారాసా నేతల్లో జోష్ నిపింది.బోర్డు పరిధిలో ఉన్నా మాజీ ఉపాధ్యక్షులు బోర్డు సభ్యులు బోయిన్ పల్లి మార్కెట్ చైర్మన్ లు, అలయ కమిటీలు, గ్రంధాలయ కమిటీలు వివిధ హొదాలోఉన్న నేతలు ఏకమై రేపటి ఎన్నిక్కల్లో అభ్యర్థి లాస్య నందిత గెలుపుకి పాటుపడానాలి ఈ సందర్బంగా సమావేశంలో వెల్లడించారు.అంతర్గత లుకలుకలు పక్కన పెట్టి అందరి చూపు మనవైపు ఉండేట్లు వ్యవహరిస్తే అద్భుత ఫలితాలు ఉంటాయని మంత్రి సూచనలు చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో గతంలో జాతీయ ప్రాంతీయ పార్టీలు పాలించిన అభివృద్ధి మాత్రం శూన్యం. అదే విధంగా 2014 జూన్ 2 తెలంగాణ సాధించున్న తర్వాత ఉద్యమ పార్టీ, రాజకీయా పార్టీగా మారి గత 55ఏళ్ళ లో జరగని అభివృద్ధి కేవలం 10ఏళ్ళ లోనే కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వడ్ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న విషయం అందరికి తెలిసిందే.అలాగే దివంగత



నేత ఎంఎల్ ఏ సాయన్న అంటే సీఎం కెసిఆర్ కి ఆప్తులు. ఆయన పై ఉన్నా ప్రేమ,గౌరవంతోనే అభ్యర్థి వయస్సులో చిన్నదైనా లాస్య నందిదకు అనుభవం లేకున్నా "బి ఫారం" ఇచ్చారు.

**భవిష్యత్తు కార్యాచరణ పై తలసాని" దశ దిశ "**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 2.5 లక్షల ఓటర్లు ఉన్నారు. అలాగే బోర్డు పరిధిలో 8 వార్డ్ లు ఒక మోండా డివిజన్ కలిగి ఉంది. ఈ రోజు 8 వ వార్డ్ రిసాల బజార్ నుంచి పాదయాత్ర మొదలవుతుందని ఏ వార్డ్ నాయకులు అదే ప్రాంతంలో ప్రచారం ముమ్మరం చేయాలని గులాబీ బాస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు క్లుప్తంగా వివరించాలని, అదేవిదంగా దశల వారిగా అన్ని వార్డు ల్లో ప్రచారంలో నాయకులు నేతలు కార్యకర్తలతో పాటుముఖ్యం గా బేవరిజెస్ చైర్మన్ గజ్జల నాగేష్ కి బాధ్యతలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. బోర్డు పరిధిలో అందర్గత వర్గ పోరు:పశు సంవర్ధక, సినిమాటోగ్రాఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ, ఉద్యమ సమయం నుంచి ఈరోజు వరకు అహర్నిశలు కష్టపడుతూ దివంగత నేత సాయన్న కుటుంబంలో ఒకరిగా నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేసిన మాకు గుర్తింపు లేకపోవడంతో బాధాకరంగా ఉందన్నారు.

ఇంచార్జి వ్యవహార శైలి ఇలా ఐతే భవిష్యత్తులో గెలుపు, ఓటములు కాలమే సమాధానం చెబుతుంది. ఏక పక్ష నిర్ణయాలతో కొంత మందిని అక్కున చేర్చుకుని బాధ్యతలు అప్పచెప్పి మరికొందరిని విస్మరించడం సరైంది కాదని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో బిఆరెఎస్ అభ్యర్థి లాస్య నందిత, బేవెరెజెస్ చైర్మన్ గజ్జల నాగేష్, బోయినపల్లి మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆరెఎస్ సినియర్ మహిళా నాయకురాలు నివేదిత,విఠలేశ్వ ఆలయ కమిటీ చైర్మన్ రాజు సింగ్,మాజీ బోర్డు సభ్యులు లోక నాథ్, పాండు యాదవ్, నళిని కిరణ్, అనిత ప్రభాకర్, ప్యారాసాని భాగ్యశ్రీ, మోండా మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బోర్డు వార్డ్ అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, తేజ్ పాల్, పెద్దల నర్సింహా, గోపి, నర్సింగ్ రావు, కిరణ్ ,కంటోన్మెంట్ జాగృతి మహిళా అధ్యక్షురాలు సరిత, కో ఆప్షన్ మెంబెర్ నర్సింగ్ ముదిరాజ్, బోయినపల్లి మాజీ చైర్మన్ కదీర్ వల్లి, ఏఎంసీ మాజీ చైర్మన్ టీ ఎన్ శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పరిహారానికి సింగరేణి యాజమాన్యం మొండి చేయి

**269 ఎకరాలు భూసేకరణ చేస్తామని చెప్పి, 163 ఎకరాలకు పరిహారం ఇచ్చిన సింగరేణి యాజమాన్యం**





**గోదావరిఖని(ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో సింగరేణి ఓసీపీ 5 ప్రాజెక్టు కోసం గ్రామంలో 269 ఎకరాలు సేకరించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం భూ సేకరణ విషయంలో వివిధ కారణాలతో రైతులను ఇబ్బంది పెడుతూ కాలయాపన చేస్తూ. రైతులకు ఆశ పెడుతూ సింగరేణి యాజమాన్యం తన పనులు నిర్వహిస్తూ ప్రాజెక్టును మొదలుపెట్టింది. కానీ రైతులకు పరిహారం ఇవ్వడంలో జాప్యం కావడంతో 106 ఎకరాల్లో ఉన్న రైతులు కోర్టును ఆశ్రయించి స్టే ఆడర్ తీసుకువచ్చారు.దీంతో ఆ 106 ఎకరాల్లో సింగరేణి యాజమాన్యం పనులు నిలిపివేశారు. మీద 163 ఎకరాల్లో ప్రాజెక్ట్ నిర్వహించడానికి రైతులకు పరిహారం ఇస్తామని చెప్పి డిక్లరేషన్ ఫామ్ మీద భూ నిర్వాసితుల సంతకాల సేకరించి మీకు చెక్కులు తయారు చేసాము రేపో మాపో ఇస్తామని చెప్పి మీ భూములపై విజిలెన్స్ కు ఎవరో ఫిర్యాదు చేశారని పరిహారం ఇవ్వడానికి ఇలాంటి కొర్రీలు చెబుతూ సింగరేణి యాజమాన్యం కాలియాపన చేస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భూ దళారుల ఫిర్యాదుతో రైతులను ఇబ్బంది పెడుతున్న సింగరేణి గ్రామంలోని కొన్ని భూములను కొంతమంది భూ దళారులు సింగరేణి ప్రాజెక్టు లో భూ పరిహారం కింద లక్షల్లో డబ్బులు వస్తాయని ఇతర ప్రాంతాల్లోని కొంతమందికి బడా బాబులకు లేని నకిలీ పత్రాలు తయారుచేసి భూములను విక్రయించారు.ప్రాజెక్టు కోసం సింగరేణి యాజమాన్యం భూసేకరణ చేపట్టింది.రెవెన్యూ సింగరేణి అధికారులు చేపట్టిన సర్వేలో దళారుల చేతిలో మోసపోయిన కొంతమంది పేర్లు సర్వేలో లేకపోవడంతో భూములు తీసుకున్న వ్యక్తులు అమ్మిన వ్యక్తుల దగ్గరికి వెళ్లి దబాయించడంతో ఈరోజు దళారులు అమ్మిన భూముల్లోని బినామీల కోసం గ్రామ రైతుల పరిహారం రాకుండా చేసి దళార్లు సింగరేణి అధికారులు కుమ్మక్కై దళారులతో ఫిర్యాదు చేపించి సింగరేణి యాజమాన్యం పరిహారం ఇవ్వకుండా ఇదొ సాకుగా ముందు పెట్టి పరిహారం ఇవ్వడంలో రైతులను ఇబ్బంది పెడుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.పరిహారానికి అడ్డంకులు చెబితే మా భూములు మాకు ఇవ్వండి.భూముల ను కొలు పోయి నాలుగున్నర సంవత్సరాలుగా ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను దళారుల ఫిర్యాదు ను పరిగణలోకి తీసుకొని పరిహారం ఇవ్వడంలో అడ్డంకులు చెబుతున్న సింగరేణి యాజమాన్యం ప్రాజెక్టు నిర్వహిస్తున్న మా భూములను మాకే ఇవ్వండి అని రైతులు చెప్తున్నారు. భూ సేకరణ చేసే విషయంలో దళార్లకు సింగరేణి లోని కొంతమంది అధికారులకు ఏమైనా స్నేహబంధాలు ఉన్నాయా?....డిక్లరేషన్ తీసుకున్న తర్వాత పరిహారం ఇవ్వడంలో అడ్డంకులు సృష్టిస్తున్నారు. మా భూములు మాకు ఇవ్వండి అని రైతులు సింగరేణి యాజమాన్యాన్ని అల్టిమేట్ జారీ చేశారు.సమస్య పరిష్కరించకుంటే తీసుకున్న మా భూములలో నాగన్లేసి రోడ్డుతో సహా దున్నుతామని హెచ్చరించిన రైతులు..పరిహారం ఇవ్వడంలో సింగరేణి యాజమాన్యం వివిధ కారణాలతో రైతులను ఇబ్బంది పెడుతూ భూములు తీసుకొని సాగు లేకుండా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ కోసం ఎన్నో విధాలుగా అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా మేము తీసుకోకుండా ప్రాజెక్టు కోసం భూములు ఇస్తే ఈరోజు దళారుల కోసం మా పరిహారం ఆపడం సింగరేణి యాజమాన్యం కు సబబు కాదని అన్నారు.ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు నిర్మాణ కోసం మా భూములు తీసుకున్న సింగరేణి యాజమాన్యం రెండు రోజులలో సమస్యను పరిష్కరించకుంటే మా భూములలో నాగండ్లు వేసి రోడ్డుతో సహా మా భూముల్లో దున్నుతామని రైతులు హెచ్చరించారు.

# శ్రీశైల క్షేత్రంలో 3 వ రోజు వైభవంగా దసరా మహోత్సవాల సందర్భంగా చంద్రఘంట స్వరూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

**దసరామహోత్సవాలలో భాగంగా**
**ప్రతీరోజు కుమారి పూజలు**
**నిర్వహించడం జరుగుతోంది.**
**శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న**
**వాహనసేవలలో భాగంగా**
**రావణవాహనసేవ జరిపించబడుతుంది**







శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)దసరా మహోత్సవాలలో భాగంగా మూడవ రోజు ఉదయం అమ్మవారికి ప్రాతఃకాల పూజలు, విశేషకుంకుమార్చనలు,నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహెూమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహెూమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హెూమం జరిపించబడుతాయి. రోజు రాత్రి 9.00 గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరగనున్నాయి.కుమారీ పూజదసరామహెూత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారీపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారి పూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.చంద్రఘంట అలంకారం ఈ నవరాత్రి మహెూత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని చంద్రఘంట స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది.నవదుర్గలలో మూడవ రూపమైన ఈ దేవి దశ భుజాలను కలిగి ఉండి ప్రశాంతమైన వదనంతో సాత్విక స్వరూపిణిగా ఉంటుంది. ఈ దేవి శాంతస్వరూపిణి అయినప్పటికీ యుద్ధోన్ముఖురాలై ఉండటం విశేషం.ఈ అమ్మవారి మస్తకంపై అర్ధచంద్రుడు అలరాడుతున్న కారణంగా ఈ దేవిని చంద్రఘంటాదేవిగా పిలుస్తారు.ఈ దేవిని పూజించడం వల్ల భక్తుల కష్టాలన్నీ తీరుతాయని శాస్త్రాలు చెప్పబడుతోంది. ఇంకా ఈ దేవీ ఆరాధన వల్ల సౌమ్యం, వినమ్రత కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.రావణవాహనసేవఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఈ రోజు రావణవాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, రావణవాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లో చేరికలు

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**జగిత్యాల** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి తీసుకువచ్చిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి పలువురు కాంగ్రెస్, బిజెపి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు..జగిత్యాల పట్టణ వంజారి సంఘం అధ్యక్షుడు,కాంగ్రెస్ నాయకులు పోతునుక మహేష్ ,ప్రధాన కార్యదర్శి లవంగ రాజేందర్,కార్యవర్గ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర మెంబర్ దావనపల్లి జ్ఞానేశ్వర్ తోపాటు ఆయన అనుచరులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరగా వారిని ఎమ్మెల్సీ కవిత కండువా కప్పి ఆహ్వానించారు.. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు తీసుకెళ్లాలని ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరించాలని రానన్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ దావా వసంత సురేష్,లైబ్రరీ ఛైర్మన్ డా చంద్ర శేఖర్ గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ ,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.ఎన్నికల ఖర్చు నిమిత్తం 10 వేలు అందజేతజగిత్యాల పట్టణ మైనార్టీ యువ నాయకులు అసద్ బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్ కు ఎన్నికల ఖర్చు నిమిత్తం రూపాయలు10 వేలు చెక్కును ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా అందజేశారు..

# శ్రీశైల దేవస్థానం లో దసరా నవరాత్రులు సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ హాట్ కామెంట్స్

**చంద్రబాబు వ్యవహారాన్ని కెమెరామాన్**
**గంగతో రాంబాబు సినిమాతో పోల్చారు**
**ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి టిడిపి**
**కోవర్టు కింద మెలిగేలా ప్రవర్తిస్తుందని**
**పురందేశ్వరి బిజెపి అధ్యక్షురాలు**





శ్రీశైలం (ప్రశ్న న్యూస్) దసరా సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లని మంత్రి కొట్టు సత్యనారాయణ దర్శించుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి కొట్టు సత్యనారాయణ హాట్ కామెంట్స్ చేశారు రాజధాని తరలింపు దసరాకు అనుకున్న ఆఫీసు,వసతికి ఇబ్బంది అవుతుందని డిసెంబర్ లో తరలించాలని సీఎం భావిస్తున్నారు చంద్రబాబు వ్యవహారాన్ని కెమెరామాన్ గంగతో రాంబాబు సినిమాతో పోల్చారు చంద్రబాబుపై కక్ష సాధింపు అయితే ప్రభుత్వం ఏర్పడి 4 న్నర ఏళ్ళు అవుతుంది తొందరపడలేదుగా అన్నారు ప్రభుత్వం చట్ట విరుద్ధంగా గాని అక్రమంగా గాని చంద్రబాబును అరెస్టు చేయలేదని చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కేంద్రానికి రహస్యాలన్నీ తెలిసాయని ఏజెన్సీ ఆధారాలు ఫైల్స్ ను తగలబెట్టిందని కానీ నిఘా సంస్థలు ఇంటిలిజెన్స్ ద్వారా కేంద్రానికి సమాచారం చేరవేశాయన్నారు చంద్రబాబు కుటుంబ సభ్యులు బాబు బరువు తగ్గారని గోల చేస్తున్నాయని అయితే చంద్రబాబు జైలుకు వచ్చినప్పటికీ ఇప్పటికీ కేజీ బరువు పెరగాలని స్వయంగా జైలుశాఖ డి.ఐ.జి అధికారులే చెప్పిన చంద్రబాబు కుటుంబ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు చంద్రబాబుకు ఇంటి భోజనం వస్తుంది దానీలో కూడా ఏ కుట్ర కోణం దాగి వుందోనని ముందుగా భద్రత సిబ్బంది వాళ్లు టేస్ట్ చేసి లోపలికి పంపిస్తున్నారు రాజమండ్రి జైలు భద్రత బాగుందని చీమ కూడా చెట్టుకు మనదని దోమలు కూడా రాకుండా దోమతేరాలు వేసి రక్షణ కల్పిస్తామన్నారు ముఖ్యంగా సీఎం జగన్ చెప్పినట్లు రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్ని కలిసిన 0 ప్లేస్ 0 అవుతుందన్నారు ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి టిడిపి కోవర్టు కింద మెలిగేలా ప్రవర్తిస్తుందని పురందేశ్వరి బిజెపి అధ్యక్షురాలు కానీ టిడిపి అధ్యక్షురాలిగా వ్యవహరిస్తుందని ఇటీవల పురందేశ్వరి చెల్లి కొడుకును తీసుకొని అమిత్ షాను కలిసిందని గతంలో పురందేశ్వరి భర్తన్ఏ చంద్రబాబు గురించి బుక్స్ రాశారు అవి మర్చిపోయారా అంటూ ఘాటు వ్యాఖ్యలు మంత్రి కొట్టు సత్యనారాయణ చేశారు

# సింహ వాహనసేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ



**తిరుమల :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం తెరిచినప్పటి నుండి జరిగే సేవలలో సుప్రభాతసేవ భక్తలోకంలో ఎంతో విశిష్టత నంచరించుకున్నది. సుప్రభాతంలో తొలి శ్లోకం రామాయణంలోనిది, రెండవ శ్లోకం విష్ణు పురాణంలోనిది, పరమాత్మను సుప్రభాతంతో మేల్కొల్పడం ఒక అద్భుత ఫలితాన్నిచ్చే వైదిక కర్మ. తిరుమలలో ధనుర్మాసంలో తప్పించి ప్రతిరోజు పఠింపబడే ఈ సుప్రభాతాన్ని నేటి బాల బాలికలకు, యువకులకు అర్థమయ్యే రీతిలో ఆకర్షణీయమైన తైలవర్ణ చిత్రాలతో తాత్పర్యసహితంగా టీటీడీ అందిస్తున్నది. ఇదివరలో తెలుగు, కన్నడ, భాషలలో అందించిన ఈ శ్రీ వేంకటేశ్వర సచిత్ర సుప్రభాతాన్ని, ప్రస్తుతం తమిళ భాషలో తమిళ భక్తుల సౌకర్యార్థం టీటీడీ అందిస్తున్నది.

# అసంతృప్త కమిటీలు సైలెంట్

అధికార పార్టీ వైఫల్యాలపై ఫ్లెక్సీలు, పోస్టర్ల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే ఆలోచనతో ఈ కమిటీని నెలకొల్పింది. సోషల్ మీడియా టాస్క్ కూడా అప్పగించింది. అయితే ఇప్పటివరకు ఆ దిశగా కార్యాచరణ లేదు. స్టేట్ పార్టీ ఆఫీసు దగ్గర ఇంతకాలం కనిపించిన సాలు దొరా సెలవు దొరా డిజిటల్ డిస్‌ప్లే కూడా పనిచేయడం మానేసింది.

## ఇన్‌ఫ్లూయెన్స్ చేయని కమిటీ

సీనియర్ నాయకురాలు డీకే.అరుణ ఆధ్వర్యంలో ఇన్‌ఫ్లూయెన్స్ ఔట్ రీచ్ కమిటీని పార్టీ నెలకొల్పింది. పట్టణాల మొదలు గ్రామాల వరకు ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లడానికి ప్రభావం చూపగలిగే వ్యక్తుల ద్వారా కొన్ని కార్యక్రమాలను నిర్వహించాలన్న ఈ కమిటీ లక్ష్యం గాడిన పడలేదు. సెలెబ్రిటీలు, క్రీడాకారులు తదితర వ్యక్తులను కలిసి పార్టీకి ఉపయోగపడేలా కార్యక్రమాలను నిర్వహించడం, క్యాంపెయిన్ చేయడం, వారి మెసేజ్లను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఇలాంటివి చేయాల్సిన కమిటీ ఇప్పటికీ ప్రోగ్రామ్ చేపట్టలేదు. సికింద్రాబాద్ సిక్ విలేజ్లో సమావేశం జరగలేదు. నిర్వహించినా దానికి కొనసాగింపుగా ఏమీ జరగలేదు.

## ఊపందుకున్న మేనిఫెస్టో కమిటీ

మేనిఫెస్టో తయారీ కోసం మాజీ ఎంపీ వివేక్ అధ్యక్షతన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో ఏర్పడిన కమిటీ రెండు మూడు సిట్టింగ్లు వేసి కొన్న అంశాలను క్రోడీకరించింది. వివిధ సెక్షన్ల నుంచి అభిప్రాయాలను స్వీకరించింది. దసరా పండుగ నాటికి మేనిఫెస్టోను రిలీజ్ చేయాలని భావిస్తుంది. విద్య, వైద్యం, చేతివృత్తులవారికి ఉచిత కరెంటు, ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్, తొలి ఏడాదిలో లక్ష ఉద్యోగాల భర్తీ, రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల తాగునీటి సరఫరా అంశాలను మేనిఫెస్టోలో పెట్టాలనుకుంటుంది. ఎస్సీ కాలనీలు, మురికివాడల్లోని ఇళ్లకు ఆస్తిపన్ను నుంచి పూర్తి మాఫీ కల్పించాలనే ప్రతిపాదన కూడా చేసినట్లు తెలుస్తోంది.

# నెక్స్ట్ ఏంటి.?

వారాహి యాత్ర ఐదవ దశ నిర్వహణ, జనసేన తెలుగుదేశం సమన్వయ కమిటీల ఉమ్మడి సమావేశ నిర్వహణ అంశాలపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించిన జనసేన అధినేత త్వరలో మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని, అందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై, జనసేన, తెలుగుదేశం పార్టీల సమన్వయ కమిటీలో ఉమ్మడి సమావేశ నిర్వహణపై ఆయన చర్చించారు. అంతేకాదు రాష్ట్రరైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులు, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం వల్ల కృష్ణ పశ్చిమ డెల్టాలో నాలుగు లక్షల ఎకరాలు ఎండిపోయిన అంశం ప్రధానంగా చర్చించారు. రైతుల పక్షాన నిలవాలని అందుకు చేపట్టే పోరాటంపై ప్రణాళిక సిద్ధం చేయాలని పవన్ కళ్యాణ్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కు సూచించారు. రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు కూడా సకాలంలో ఇవ్వలేని పరిస్థితి ఉందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. జనసైనికులు, వీర మహిళలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని చర్చించిన పవన్ కళ్యాణ్ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి వెళ్లి వైసీపీ పాలనను ఎండగట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

# క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

చంద్రబాబుకు తీర్పు వచ్చే వరకూ ఉత్కంఠ కొనసాగనుంది. శుక్రవారం లోపే తీర్పు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు దాఖలు చేసిన ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ ఎస్ఎల్పీ పై విచారణ ఆ రోజుకు ధర్మాసనం వాయిదా వేసింది.

## శుక్రవారం లేదా ఆ తర్వాత తీర్పు ప్రకటించే అవకాశం

అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రిటర్న్ ఆర్గ్యుమెంట్స్ రాతపూర్వకంగా ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించింది. తాము కూడా అవసరమైతే లిఖితపూర్వక వాదనలు సమర్పిస్తామని చంద్రబాబు తరపు లాయర్ సాల్వే సుప్రీంకోర్టుకు తెలిపారు. ధర్మాసనం అందుకు అంగీకరించింది. మధ్యాహ్నం 2 గంటలకు విచారణ ప్రారంభమైన ముకుల్ రోహత్గీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. చంద్రబాబుకు 17ఏ సెక్షన్ వర్తించదన్నారు. వాదనల సందర్భంగా ధర్మాసనం పలు సందేహాలను లేవనెత్తింది. విచారణ ప్రారంభమయ్యే సరికి సెక్షన్ 17ఏ ఉంది కాబట్టి వర్తిస్తుందని న్యాయమూర్తి ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు.

## రాజకీయ కక్ష సాధింపుల కేసేనని చంద్రబాబు లాయర్ వాదన

గంటకుపైగా వాదనలను ప్రభుత్వం తరపు న్యాయవాది రోహత్గీ వినిపించారు. తర్వాత చంద్రబాబు తరపు లాయర్ వాదించారు. చంద్రబాబు తరపున వర్చువల్‌గా వాదనలు వినిపించిన సాల్వే చట్ట సవరణను ముందు నుంచి వర్తింపచేసే అంశంపై వాదనలు వినిపించారు. చట్టసవరణను ముందు నుంచి వర్తింపచేసే అంశంపై పలు తీర్పులను ఉటంకించారు. 2019 నాటి 'శాంతి కండక్టర్స్' కేసును ప్రస్తావించారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఏ చట్టం కింద రక్షణ ఉంటుందని రాజకీయ కక్ష సాధింపులు లేకుండానే ఈ సెక్షన్ తీసుకు వచ్చారని ఎన్నికలకు ముందు ఈ తరహా రాజకీయ సాక్ష సాధింపులు ఉంటాయన్నారు.

## తీర్పుపై ఉత్కంఠ

ఈ కేసులో రిమాండ్ సమయంలో చంద్రబాబు చేర్చారని ఎలాంటి పరిస్థితుల్లోనైనా 17ఏ వర్తిస్తుందని సాల్వే అన్నారు. రిమాండ్ రిపోర్టు, కౌంటర్ అఫిడవిట్లు మొత్తం ఆరోపణలతో నిండి ఉన్నాయని విపక్ష నేతను విచారించడం తమ హక్కుగా ఈ ప్రభుత్వం భావిస్తోందన్నారు. చంద్రబాబుకు 17ఏ సెక్షన్ వర్తిస్తే మొత్తం కేసులన్నీ తేలిపోయే అవకాశం ఉండంతో సుప్రంకోర్టు తీర్పుపై ఆసక్తి వ్యక్తమవుతోంది.

# మాది చేతల, చేనేతల ప్రభుత్వం

చీరలు ఇచ్చేందుకు మాత్రమే కాదని చేనేతలకు చేతి నిండా పని కల్పించేందుకు కూడా అని వివరించారు. చేనేతలకు ఎలాగైనా భరోసా కల్పించాలన్న లక్ష్యంతో కేటీఆర్ ఈ పథకాన్ని ఆలోచించి ఈ పథకాన్ని కేబినెట్ ముందు ఉంచారని దానికి తామంతా ఒప్పుకున్నామని చెప్పారు. అలాంటి గొప్ప లక్ష్యంతో తీసుకొచ్చిన పథకం గురించి తెలియక కొందరు చీరలను కాల్చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కేసీఆర్.

## - కేసీఆర్ మాటల్లో అర్థం అదేనా.?

ఇదే క్రమంలో కేటీఆర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు కేసీఆర్. కేటీఆర్‌ను ఇన్ని రోజులు ఆశీర్వదించారని అందుకు తగ్గట్టుగానే చాలా పనులు చేశాడని ఇంకా చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాగా కేటీఆర్‌కు చాలా మంచి భవిష్యత్ ఉందని తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని చెప్పుకొచ్చారు.

కాగా ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. ఇప్పటికే కేటీఆర్‌ను సీఎం చేయాలని కేసీఆర్ చూస్తున్నారని ప్రతిపక్షా నేతలు ఆరోపిస్తూ వస్తున్నారు. ప్రధాని మోదీ కూడా మొన్న కీలక కామెంట్లు చేశారు. కాగా ఇలాంటి సమయంలో కేసీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలతో3 కేటీఆర్ సీఎం అయ్యే అవకాశం ఉందని హింట్ ఇచ్చినట్టుగా శ్రేణులు భావిస్తున్నారు.

## - ధరణీ తీసేస్తే బాధలు తప్పవు

మరోవైపు కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన కేసీఆర్ దాదాపు మూడేళ్ల మేథోమదనం తర్వాత రైతుల భూములు కాపాడేందుకు ధరణి పోర్టల్ తీసుకొచ్చామని వివరించారు. ధరణీ పోర్టల్ ద్వారా రైతుల భూములు వారి పేరు మీదే ఉంటాయని అక్రమాలకు తావుండదని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ పావుగంటలో అవుతోందని చెప్పుకొచ్చారు. ఇలాంటి పోర్టల్‌ను కాంగ్రెస్ నేతలు బంగాళాఖాతంలో పడేస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌ను తీసుకొస్తే మళ్లీ రైతుల కష్టాలు మొదలవుతాయని చెప్పుకొచ్చారు. ఆపద మొక్కులు మొక్కే వారిని ఎప్పుడూ నమ్మొద్దని కేసీఆర్ సూచించారు.

# బహుజన భరోసా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పండుగ షురూ అయ్యింది. దీంతో రాష్ట్ర ప్రజలను ఆకట్టుకునేందుకు రాజకీయ పార్టీలు తమ ప్రధాన అస్త్రమైన మేనిఫెస్టోలను ఆకర్షణీయమైన పథకాలతో సిద్ధం చేశాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఒకదాని తర్వాత ఒక పార్టీ తమ మేనిఫెస్టోలను విడుదల చేస్తున్నాయి. కాగా ఈసారి కాంగ్రెస్ పార్టీ అన్ని పార్టీల కంటే ముందుగానే ఆరు గ్యారెంటీల పేరుతో తమ మేనిఫెస్టో విడుదల చేయగా బీఆర్ఎస్ పార్టీ దాని కంటే ఇంకొంచెం ఆకర్షణీయంగా తయారు చేసిన మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇక ఇప్పుడు ఈ ఎన్నికల్లో దొర పాలనను అంతమొందించి బహుజన సమాజాన్ని స్థాపిస్తామంటూ నడుం బింగించిన బీఎస్పీ కూడా తన మేనిఫెస్టోను ప్రకటించింది. మాజీ ఐఏఎస్ ఆర్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల బరిలో దిగిన బీఎస్పీ ఇప్పటికే 20 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది బీఎస్పీ. అయితే బహుజన సమాజం స్థాపించాలన్న లక్ష్యంతో బరిలోకి దిగుతున్న బీఎస్పీ పది పథకాలతో తన మేనిఫెస్టోను ప్రకటించింది. అయితే ఈ మేనిఫెస్టోలో ఆసక్తికర హామీలు ఇచ్చింది బీఎస్పీ. అన్ని పార్టీలు మేనిఫెస్టోల్లో మహిళలకు పెద్దపీట వేస్తుండగా బీఎస్పీ కూడా వనితలకు ఆకర్షణీయ పథకాన్ని ప్రకటించింది. మహాలక్ష్మీతో కాంగ్రెస్, సౌభాగ్య లక్ష్మీతో బీఆర్ఎస్ గౌరవ వేతనాలిచ్చి చేతులు దులుపునేందుకు ప్రయత్నిస్తే బీఎస్పీ మాత్రం చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి పేరుతో పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద మహిళా కార్మికులు, రైతులకు ఉచితంగా వాషింగ్ మిషన్లు, స్మార్టు ఫోన్లతో పాటు డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపింది. అంగన్వాడీ, ఆశా వర్కర్ల ఉద్యోగుల క్రమబద్దీకరణతో పాటు మహిళా సంఘాలకు ఏటా లక్ష రుణం ఇవ్వనున్నట్టు ప్రకటించింది.

ఇదిలా ఉంటే కాన్షీ యువ సర్కార్ పేరుతో ఐదేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు, ఇందులో 5 లక్షలు మహిళలకే ఇవ్వనున్నట్టు పేర్కొంది. షాడో మంత్రులుగా విద్యార్థి నాయకులకు ఛాన్స్ ఇవ్వనున్నట్టు పేర్కొంది. పూలే విద్యా దీవెన పేరుతో మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్, ప్రతి మండలం నుంచి 100 మందికి విదేశీ విద్ర, ఏఐతో పాటు కోడింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొంది. బహుజన రైతు ధీమా పేరుతో ప్రతి పంటకు కనీస మద్దతు ధర, రైతుకు విత్తు నుంచి విక్రయం వరకు కచ్చితమైన ప్రభుత్వ రాయితీతో పాటు ధరణి పోర్టల్‌ను కూడా రద్దు చేస్తామని హామీ ఇచ్చింది బీఎస్పీ. దొడ్డి కొమురయ్య భూమి హక్కు పేరుతో భూమి లేని ప్రతి పేద కుటుంబానికి ఎకరం భూమిని ఇవ్వనున్నట్టు హామీ ఇచ్చింది బీఎస్పీ. బ్లూ జాబ్ కార్డు పేరుతో ఏడాదిలో 150 రోజుల పాటు 350 రూపాయల కూలీతో ఉపాధి హామీ కల్పించనున్నట్టు పేర్కొంది. నూరేళ్ల ఆరోగ్య ధీమా పేరుతో ప్రతీ కుటుంబానికి 15 లక్షల ఆరోగ్య భీమా ఇవ్వనున్నట్టు పేర్కొంది. అంతేకాదు ఏటా 25 వేల కోట్లతో ఆరోగ్య బడ్జెట్ పెట్టనున్నట్టు వివరించింది. వలస కార్మికులు సంక్షేమ నిధి పేరుతో 5 వేల కోట్ల నిధితో గల్ఫ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. భీం రక్షా కేంద్రాలు పేర్లతో వృద్ధులకు హాస్టల్, ఆహారం, ఉచిత వైద్యం అందించనున్నట్టు హామీ ఇచ్చారు. షేక్ బందగీ గృహ బరోసా పేరుతో ఇళ్లులేని వారికి 550 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టుకునే వారికి 6 లక్షల సాయం, ఇంటి పునర్నిర్మాణానికి ఒకటిన్నర లక్ష సాయం అందిచనున్నట్టు బీఎస్పీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది.

# జగన్‌కు బిగ్ రిలీఫ్

పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈ విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. కోడి కత్తి కేసులో లోతైన దర్యాప్తు కోరుతూ గతంలో జగన్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. 2019 ఎన్నికలకు ముందు విశాఖ విమానాశ్రయంలో తనపై కోడికత్తితో దాడి ఘటన కేసులో సీఎం జగన్ ఎన్ఐఏ కోర్టును ఆశ్రయించారు. లోతైన విచారణ చేయాలని పిటిషన్ దాఖలు చేయగా జులై 25న ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో ఎన్ఐఏ కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఎన్ఐఏ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిందని ప్రధానంగా ప్రస్తావించారు. అలాగే ఈ కేసులో నిందితుడు శ్రీనివాసరావుకు నేర చరిత్ర ఉందని కానీ ఆ అంశాన్ని పట్టించుకోకుండా ఎయిర్ పోర్టులో క్యాంటిన్ నిర్వాహకుడు ఉద్యోగంలోకి తీసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. కుట్ర కోణం తేల్చేందుకు మరింత లోతైన విచారణ జరపాలని ప్రధానంగా హైకోర్టును కోరారు.

# రేవంత్ రెడ్డి 'గ్యారెంటీ' హామీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తొలి ఉద్యోగం నీకే ఇస్తామని ఓ దివ్యాగురాలికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అభయ హస్తం అందించారు. పీజీ పూర్తి చేసినా కూడా అటు ప్రైవేటులో, ఇటు ప్రభుత్వంలో ఎక్కడా ఉద్యోగం రాలేదని నాంపల్లికి చెందిన దివ్యాంగురాలు (మరుగుజ్జు) రజినీ అనే అమ్మాయికి రేవంత్ రెడ్డికి తన ఆవేదన తెలిపింది. రజినీ బాధను విన్న రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆ సభకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే వస్తారని చెప్పుకొచ్చారు. అయితే అదే రోజున, వాళ్ల ముందే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఉద్యోగం తనకే ఇస్తుందని హామీ ఇచ్చారు. ఇది తన గ్యారంటీ అని రేవంత్ స్పష్టం చేశారు. స్వయంగా తానే కాంగ్రెస్ గ్యారంటీ కార్డును రజినీ పేరుతో రాసి ఇచ్చారు. అయితే ఈసారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా అధికారం తమదేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018తో పోలిస్తే ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలపడిందని చెప్తున్నారు. వాళ్ల నమ్మకానికి సర్వేలు కూడా బలం చేకూరుస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే అన్ని విషయాల్లో ఆచీ తూచీ కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాలు తీసుకుంటుంది. అధిష్ఠానం కూడా తెలంగాణ మీద ప్రత్యేక దృష్టి సారించింది. మొన్న ఆరు గ్యారెంటీలు ప్రకటించేందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు మల్లిఖార్జున ఖర్గే కూడా వచ్చారు. ఇక నేటి నుంచి ప్రారంభించబోయే ప్రచారానికి కూడా రాహుల్ గాంధీ, ప్రియాంక కూడా రానున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్ కూడా ఖరారైంది.

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు పదే పదే కాంగ్రెస్ పార్టీ మీద ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. డబ్బులు, మందు పంచి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బు, లిక్కర్ పంచి ఎన్నికల్లో గెలవాలని చూశారన్నారు. బీజేపీ, బీఆరెస్ పోటీ పడి ఉప ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు చేశాయన్నారు. నెల రోజుల్లో 60 కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే మునుగోడు ఉప ఎన్నిక జరిగిన 30 రోజుల్లో 300 కోట్ల మద్యం అమ్మారన్నారు. మునుగోడులో కాంగ్రెస్ చుక్క మందు, రూపాయి డబ్బు కూడా పంచలేదని స్పష్టం చేశారు. దేశంలోనే హుజూరాబాద్ అత్యంత ఖరీదైన ఎన్నికలని ఆనాడు విశ్లేషకులు చెప్పారని గుర్తు చేశారు. మునుగొడు ఉప ఎన్నికల్లో అంతకంటే ఎక్కువ ధన ప్రవాహం జరిగిందన్నారు.

అందుకే తమపై ఆరోపణలు చేస్తున్న కేసీఆర్‌కు సూటిగా సవాల్ విసిరానన్నారు రేవంత్ రెడ్డి. చుక్క మందు, డబ్బు పంచకుండా ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరానని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతోనే ఎన్నికలకు వెళ్తుందని ఉద్ఘాటించారు. అమరవీరుల స్థూపం దగ్గరకు వచ్చి ప్రమాణం చేద్దామని ఆహ్వానించానని తెలిపారు. కేసీఆర్ రాకపోగా అమరుల స్థూపం వద్దకు వెళితే నన్ను అరెస్టు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతి పేరుతో పోలీసులు నిర్బంధించారన్నారు. తాము విసిరిన సవాల్ స్వీకరించకపోవడంతో కేసీఆర్ ఎన్నికల్లో డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని స్పష్టత వచ్చిందని తెలిపారు.

# చరిత్ర సృష్టించిన పుష్పరాజ్

జాతీయ ఉత్తమ నటుడుగా అవార్డ్ అందుకున్నారు అల్లు అర్జున్. పుష్ప ది రైజ్ చిత్రానికి గానూ బెస్ట్ యాక్టర్‌గా అవార్డ్ అందుకుని 70 ఏళ్ల తెలుగు సినీ చరిత్రను తిరగరాశారు అల్లు అర్జున్. ఈ సందర్భంగా అల్లు అర్జున్ రెడ్ కార్పెట్‌పై మాట్లాడుతూ 'నేషనల్ అవార్డ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

ఇది తనకి డబుల్ అఛీవ్‌మెంట్ అని చెప్తూ 'పుష్ప'లోని దీనవ్వా తగ్గేదేలే అనే డైలాగ్ చెప్పి అలరించారు పుష్పరాజ్.కాగా 70 ఏళ్ల తెలుగు సినిమా చరిత్రలో జాతీయ ఉత్తమ నటుడుగా అవార్డ్ అందుకున్న తొలి తెలుగు హీరో అల్లు అర్జున్ చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకూ ఏ తెలుగు హీరోకి జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు రాలేదు. ఉత్తమ నటుడి కేటగిరీలో అల్లు అర్జున్‌తో పాటు ఎన్టీఆర్, రామ్ చరణ్, సూర్య, ధనుష్, ఆర్య, శింబు ఇలా చాలామంది సౌత్ హీరోలు పోటీ పడ్డారు. ఉత్తమ నటుడిగానే కాకుండా పుష్ప సినిమాకి మ్యూజిక్ అందించిన దేవి శ్రీ ప్రసాద్‌కి బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా అవార్డ్ లభించింది. అలాగే దర్శకధీరుడు రాజమౌళి రూపొందించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రానికి ఆరు పురస్కారాలు దక్కాయి. ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన', కొండపొలం సినిమాలో ధమ్ ధమ్ ధమ్ పాటకు గానూ రచయిత చంద్రబోస్‌కి ఉత్తమ గీత రచయితగా పురస్కారాలు లభించాయి.

# రాజకీయ వలసలన్నీ ఆ రెండు పార్టీల మధ్యేనేనా.?

వలసలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల సమీపిస్తుండడంతో రోజు రోజుకు పార్టీలు మార్చే నేతల సంఖ్య పెరిగి పోతుంది. టికెట్ కోసం ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే, ముందు జాగ్రత్తగా ఇతర పార్టీలతో అంతర్గతంగా సంప్రదింపులు చేపడుతు తమ రాజకీయ భవిష్యత్తుకు డోకా లేకుండా జాగ్రత్త పడుచున్నారు. గట్టిగా టికెట్ కోసం పట్టుపడితే తీర ఏదో ఒక పదవి వస్తుందనే ఆశతో కొంత మంది ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ స్థాయి నాయకులకే కాకుండా, ద్వితీయ శ్రేణి నాయకులకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారనేది ఎవరికి అర్థం కాని పరిస్థితిగా మారింది.అధికార బీఆర్ఎస్ అన్ని పార్టీల కంటే ముందుగా అభ్యర్థుల జాబితాను ప్రకటించడంతో, ఆ పార్టీలో టికెట్ ఆశించి బంగపడిన నేతలు వెంటనే కాంగ్రెస్ లోకి చేరిపోయారు . దీనికి కౌంటర్ గా నియోజక వర్గాల్లో కాంగ్రెస్ లో బలంగా ఉన్న నాయకులను గుర్తించి వారిని తమ పార్టీలో చేర్చుకునేందుకు బీఅర్ఎస్ వ్యూహాన్ని అమలు చేసేందుకు రంగం సిద్దంచేస్తుంది. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలతో విభేదాలు కారణంగా ప్రత్యామ్నయం గురించి ఆలోచిస్తు ఉండగా, మరి కొంతమంది వేరే పార్టీలో టికెట్ గ్యారెంటీగా వస్తుందని భావించి పార్టీ మారిపోతున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ స్థాయి, ద్వితీయ శ్రేణి నాయకుల వలసలు మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్యనే ఈ వలసలు జోరందుకున్నాయి.

# స్వలింగ వివాహాల చట్టబద్ధతపై తీర్పు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) స్వలింగ వివాహాల చట్టబద్ధత కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం తీర్పును వెలువరించింది. ఈ పిటిషన్లపై విచారణ గత మే 11న పూర్తిచేసిన సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వులో ఉంచి విషయం తెలిసిందే. తీర్పు వెల్లడి సందర్భంగా కేంద్రం వాదించినట్టు ఇది కేవలం పట్టణ ప్రాంతాల్లో ఉన్నత వర్గాల భావన కాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే, ధర్మాసనంలోని న్యాయమూర్తులు వేర్వేరు తీర్పులు వెలువరించారు. స్వలింగ వివాహాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. స్వలింగ వివాహనికి చట్టబద్ధత కల్పించలేమని, 3:2 మెజారిటీతో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. స్వలింగ వివాహం చేసుకున్న వారిని దంపతులుగా గుర్తించలేమని, వివాహం చేసుకోవడం ప్రాథమిక హక్కు కాదని స్పష్టం చేసింది. కలిసి జీవించడం గుర్తిస్తున్నాం కానీ దాన్ని వివాహంగా పరిగణించలేమని న్యాయస్థానం వెల్లడించింది. స్వలింగ సంపర్కులను దంపతులుగా గుర్తించలేమని, ఆ జంటల అభ్యర్థనల పట్ల సానుభూతి ఉంది కాని అభ్యర్థనలకు చట్ట బద్ధత లేదని పేర్కొంది.'స్వలింగ సంపర్కం లేదా హెూమో సెక్సువాలిటీ అనేది పట్టణ భావన కాదు లేదా సమాజంలోని ఉన్నత వర్గాలకే పరిమితం కాదు. ఇటువంటి వ్యక్తులు కేవలం పట్టణాల్లోని ఉన్నత వర్గాల ప్రదేశాలలో మాత్రమే ఉన్నారని చిత్రీకరించడం భావ్యం' అని పేర్కొంది. కోర్టులు చట్టాలను చేయలేవని, కేవలం న్యాయసమీక్ష మాత్రమే చేయగలవని తెలిపింది. ప్రత్యేక వివాహ చట్టంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. 'ప్రత్యేక వివాహ చట్టంలో మార్పులు చేయాలా? వద్దా? అనేది పార్లమెంటు నిర్ణయిస్తుంది ఈ న్యాయస్థానం చట్టబద్ధమైన అంశంలో జోక్యం చేసుకోదు కానీ, వివాహం స్థిరమైన, మార్పులేని వ్యవస్థ అని చెప్పడం సరికాదు' అని అభిప్రాయపడింది.'ఒకరిపై ఒకరికి ప్రేమ, అనుబంధాన్ని వ్యక్తం చేసే సామర్థ్యం మనల్ని మనుషులుగా భావించేలా చేస్తుంది కేవలం శారీరకంగానే కాకుండా భావోద్వేగాలను పంచుకోవాల్సిన అవసరం ఇటువంటి సంబంధాలు జన్మతహ కుటుంబాలు, శృంగార సంబంధాలు మొదలైనవి కుటుంబంలో భాగంగా ఉండాల్సిన అవసరం మానవ లక్షణాల్లో ప్రధానమైంది ఇది స్వీయ అభివృద్ధికి ముఖ్యం' అని వ్యాఖ్యానించింది.జీవిత భాగస్వామిని ఎన్నుకోవడం అనేది ఒకరి జీవిత గమనాన్ని ఎంచుకోవడంలో అంతర్భాగం. కొందరు దీనిని తమ జీవితంలో అత్యంత ముఖ్యమైన నిర్ణయంగా భావిస్తారు ఇది ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, స్వేచ్ఛ మూలాల్లోకి వెళుతుందని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. ప్రత్యేక వివాహ చట్టం రాజ్యాంగ విరుద్ధం కాదని, దీనిపై ఓ కమిటీని వేయాలని కేంద్రానికి సూచించింది. 'బంధంలోకి ప్రవేశించే హక్కులో ఒకరి భాగస్వామిని ఎంచుకునే హక్కు దానిని గుర్తించే హక్కు ఉంటుంది. అటువంటి బంధాలను గుర్తించడంలో వైఫలమైతే స్వలింగ జంటల పట్ల వివక్షకు దారి తీస్తుంది. ప్రత్యి వ్యక్తికీ వారి జీవితాల నైతిక నాణ్యతను నిర్ధారించే హక్కు ఉంది. స్వేచ్ఛకు అర్థం తమకు నచ్చినట్టు ఉండగల సామర్థ్యం స్వలింగ వ్యక్తులపై వివక్ష చూపలేమని ఈ కోర్టు గుర్తించింది. చట్ట ప్రయోజనాలు,సేవలు భిన్న లింగ జంటలకు కల్పించడం స్వలింగ జంటలకు నిరాకరించడం వారి ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమే అవుతుంది' అని తెలిపింది.

## రాజకీయ వలసలన్నీ ఆ రెండు పార్టీల మధ్యేనేనా.?

వలసలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల సమీపిస్తుండడంతో రోజు రోజుకు పార్టీలు మార్చే నేతల సంఖ్య పెరిగి పోతుంది. టికెట్ కోసం ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే, ముందు జాగ్రత్తగా ఇతర పార్టీలతో అంతర్గతంగా సంప్రదింపులు చేపడుతు తమ రాజకీయ భవిష్యత్తుకు డోకా లేకుండా జాగ్రత్త పడుచున్నారు. గట్టిగా టికెట్ కోసం పట్టుపడితే తీర ఏదో ఒక పదవి వస్తుందనే ఆశతో కొంత మంది ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ స్థాయి నాయకులకే కాకుండా, ద్వితీయ శ్రేణి నాయకులకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారనేది ఎవరికి అర్థం కాని పరిస్థితిగా మారింది.అధికార బీఆర్ఎస్ అన్ని పార్టీల కంటే ముందుగా అభ్యర్థుల జాబితాను ప్రకటించడంతో, ఆ పార్టీలో టికెట్ ఆశించి బంగపడిన నేతలు వెంటనే కాంగ్రెస్ లోకి చేరిపోయారు . దీనికి కౌంటర్ గా నియోజక వర్గాల్లో కాంగ్రెస్ లో బలంగా ఉన్న నాయకులను గుర్తించి వారిని తమ పార్టీలో చేర్చుకునేందుకు బీఆర్ఎస్ వ్యూహాన్ని అమలు చేసేందుకు రంగం సిద్దంచేస్తుంది. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలతో విభేదాలు కారణంగా ప్రత్యామ్నయం గురించి ఆలోచిస్తు ఉండగా, మరి కొంతమంది వేరే పార్టీలో టికెట్ గ్యారెంటీగా వస్తుందని భావించి పార్టీ మారిపోతున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ స్థాయి, ద్వితీయ శ్రేణి నాయకుల వలసలు మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్యనే ఈ వలసలు జోరందుకున్నాయి.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

**తిరుపతి** నగరంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నగరంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా చేపడుతున్న చర్యలపై ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ, మలేరియా విభాగం అధికారులు, సిబ్బందితో మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నగరంలోని 50 వార్డుల్లో సిబ్బందికి ఫాగింగ్ యంత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అందరూ ప్రతి రోజూ ఆయా వార్డుల్లో ఫాగింగ్ చేయాలన్నారు. అలాగే నగరంలో ఎక్కడా డ్రైనేజీ కాలువలు చెత్త లేకుండా, మురుగునీరు నిలవకుండా శుభ్రం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ , మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టామని, మరింత పటిష్టంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఒక ప్రణాళిక రూపొందించి అన్ని వార్డుల్లో మాలాథిన్, అబెట్, పైరేథిన్ వంటివి ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయాలన్నారు. నీళ్ళు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని తద్వారా దోమల లార్వా పునరుత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇండ్లలో కూడా దోమలు ఉత్పత్తి కాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా యంత్రాలు రిపేర్ అయితే వెంటనే మరమ్మతులు చేపించుకోవాలని అన్నారు. అన్ని వార్డుల్లో జరుగుతున్న పనులను ఆరోగ్య శాఖ , ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేసి రోగాల నివారణకు, పరిశుభ్రతకు అన్ని చర్యలు మరింత పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, మలేరియా ఆఫీసర్ రూపకుమార్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, డి.ఈ.లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు



**జగిత్యాల** బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ ను ఇష్టారీతిన ఉల్లంఘిస్తున్నారని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు గోడలపై నినాదాలు రాస్తున్నారని కాంగ్రెస్ నాయకులు జిల్లా రిటర్నింగ్ అధికారికి మంగళవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.జగిత్యాల పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు, ఇంటి యజమానుల అనుమతులు తీసుకోకుండా గోడలపై బీఆర్ఎస్ పార్టీ నినాదాలు రాస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని పిసిసి ప్రచార కార్యదర్శులు గిరి నాగభూషణం, బండ శంకర్ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదులో పేర్కొన్నారు.తక్షణమే స్పందించిన రిటర్నింగ్ అధికారి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కిందిస్థాయి సిబ్బందితో తొలగించి వేశారు. ఎన్నికల ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని అనుసరించాలని అధికారులు సూచించారు.... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య,గుండా మధు,మన్సూర్,శేఖర్,జీవన్,గుంటి జగదీశ్వర్, మహిపాల్, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'మరదలితో హనిమూన్ ఏంటి..?

బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రా ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. కొద్దిరోజులు క్రితమే ఆప్ యువ నాయకుడు రాఘవ్ చద్దాతో రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో ఆమెకు పెళ్లయింది. వీరిద్దరూ చైల్డ్‌హుడ్ ఫ్రెండ్. చాలాకాలంగా ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తోంది. పార్టీలు, రెస్టారెంట్లు అంటూ చెట్టాపట్టాలేసుకున బాగానే తిరిగారు. ఎన్నోసార్లు మీడియా కెమెరాలకు చిక్కారు. గత నెల 24 ఇద్దరూ మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండే పరిణితి చోప్రా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. రాఘవ్ చద్దాతో పెళ్లి తర్వాత అనంతరం గ్రాండ్‌గా హనీమూన్ ప్లాన్‌ను చేసుకుంటుందని భావించారు అంతా. కానీ పరి మాత్రం భర్తతో లేకుండా మాల్దీవులు వెకేషన్‌కు వెళ్లి బాగా ఎంజాయ్ చేస్తోంది. కానీ ఆమె ఈ వెకేషన్‌కు తన మరదలితో వెళ్లినట్లు తెలిపింది. 'నేను హానిమూన్‌కు వెళ్లలేదు. ఈ ఫోటోను నా మరదలు తీసింది.

ఇది గర్ల్స్ ట్రిప్' అంటూ బికినీలో ఉన్న ఒక ఫోటో షేర్ చేసింది. ఆమె చేసిన పోస్ట్ చూసిన అభిమానులు నెటిజన్లు 'మరదలితో హనిమూన్ ఏంటి..? కొత్తగా పెళ్లైన వారు జంటగా వెళ్తే ఆ మధుర క్షణాలు చెప్పలేనివి' అని కొందరు కామెంట్ చేయగా, మరికొందరు పెళ్లై నెల కాలేదు భర్తతో కాకుండా మరొకరితో హనిమూన్ ఎంజాయ్ చేస్తున్నావా' వైరల్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆ ముద్దులో ఆ ఉద్దేశం లేదు



ఇటీవల దర్శకుడు ఎస్.రవికుమార్ చౌదరి హీరోయిన్ మన్నారా చోప్రాను వేదికపై ముద్దు పెట్టుకున్న సంగతి ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే! దానిపై దర్శకుడు అప్పుడే క్లారిటీ ఇచ్చాడు. 'అది వేరే ఉద్దేశంతో పెట్టిన ముద్దు కాదని, అయినా ఆమెకు లేని నొప్పిన మీకెందుకు' అంటూ స్పందించిన సంగతి విదితమే! ఇదే విషయంపై తాజాగా హీరోయిన మన్నారా చోప్రా స్పందించారు. తాజాగా హిందీ 'బిగ్‌బాస్ 17'లో ఈమె కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చింది. ?స్టజీపైకి ఆహ్వానం పలికిన సల్మాన్ ఖాన్ ఆ ముద్దు గురించి అడిగాడు. దీనికి బదులిచ్చిన మన్నారా.. అది మీరనుకునే ముద్దు కాదని, ప్రేమపూర్వకంగా ఆయన తనకు పెక్ తరహా ముద్దు పెట్టారని చెప్పింది. అంతే తప్ప ఇందులో వేరే ఉద్దేశం లేదని వివరించింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అంతే కాదు.. మళ్లీ ఆ ముద్దు వీడియోలో నెట్‌లో ట్రెండ్ అవుతున్నాయి. గ్లోబల్‌స్టార్ ప్రియాంక చోప్రాకు బంధువైన మన్నార 'ప్రేమ గీమా జాన్తా నై' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయింది. తర్వాత జక్కన్న, తిక్క, రోగ్, సీత వంటి చిత్రాల్లో నటించింది. అయితే వీటిలో ఏ చిత్రమూ ఆశించిన విజయం సాధించలేదు. తాజాగా రాజ్ తరుణ్తో 'తిరగబడరా సామి' సినిమాలో కీలక పాత్ర పోషించింది. ఎ.ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్ వేడుకలోనే దర్శకుడు ఈమెను ముద్దాడాడు.

## డిసెంబర్8న భారీ ఎత్తున రాబోతున్న

# 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'

టాలెంటెడ్ యాక్టర్ నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'. రైటర్ – డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 8న ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయబోతున్నట్లు ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. తాజాగా ఈ మూవీ షూట్‌లోకి యాంగ్రీమ్యాన్ రాజశేఖర్ జాయిన్ అయినట్లుగా మేకర్స్ ఓ వీడియోను అధికారికంగా విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజశేఖర్ పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతుందని మేకర్స్ చెబుతున్నారు. విడుదల చేసిన వీడియోలో కూడా అదే తెలుస్తోంది. ఆయన పాత్ర ఏంటి ఎలా ఉండబోతుందనేది క్లారిటీ లేదు కానీ.. ఈ వీడియో చూస్తుంటే మాత్రం.. వక్కంతం వంశీ ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్లుగా అయితే తెలుస్తోంది. మ్యూజికల్ జీనియస్ హారిస్ జైరాజ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన 'డేంజర్ పిల్లా..' సాంగ్, నితిన్ లుక్స్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతున్నారని, కచ్చితంగా ఆయన అభిమానులనే కాదు, ప్రేక్షకులను కూడా నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్ట్‌తో.. 'కిక్' తర్వాత ఆ రేంజ్ జోన్‌లో ఈ సినిమా తెరకెక్కుతోందని.. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్‌లాంటి ఎక్స్‌పీరియెన్స్‌నిస్తూ.. నవ్విస్తూనే సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుందని డైరెక్టర్ వక్కంతం వంశీ అన్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్యమూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు.



## 27 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో

# చంద్రముఖి-2

హిట్టయిన సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతుందంటే జనాల్లో అంచనాలుండటం సహజమే. అందులోనూ ఎవర్‌గ్రీన్ లాంటి చంద్రముఖి సినిమాకు సీక్వెల్ అంటే అంచనాలు ఆకాశాన్నంటుతాయి. పైగా సినిమాల్లో దెయ్యాలకు శరీరాన్ని అప్పుగా ఇచ్చే రాఘవ లారెన్స్ హీరోగా చేయడంతో అటు తెలుగు ఆడియెన్స్‌లోనూ ఈ సీక్వెల్‌పై తిరుగులేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్‌లు సో సోగా అనిపించినా.. కథ పరంగా ఏదైనా కొత్తదనం ఉంటుందేమో అన్న ఎక్స్‌పెక్టేషన్స్‌తో థియేటర్‌లకు వెళ్లిన ప్రేక్షకులను దర్శకుడు పి.వాసు తీవ్రంగా నిరాశపరిచాడు. కథ, కథనం, టేకింగ్ ఏది కూడా కొత్తగా లేకపోవడం.. పై పెచ్చు గ్రాఫిక్స్ దరిద్రంగా ఉండటంతో జనాలు చంద్రముఖి-2 సినిమాను తిప్పి కొట్టారు. అసలు లారెన్స్ ఈ కథను ఎలా ఒప్పుకున్నాడో అతనికే తెలియాలంటూ ఆయన ఫ్యాన్స్ తీవ్రంగా నిరాశపడ్డారు. అయితే పోటీగా ఎలాంటి సినిమాలు లేకపోవడంతో కొంత వరకు ప్రొడ్యూసర్‌లకు ఈ సినిమా నష్టాలు మిగిల్చింది. ఇక తాజాగా ఈ సినిమా ఓటీటీ డేట్‌ను ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తుంది. అక్టోబర్ 27 నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తుంది. దీనిపై త్వరలోనే అధికారికంగా ప్రకటన వచ్చే చాన్స్ ఉంది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ సినిమా హక్కులను రిలీజ్‌కు ముందే కొనుక్కోవడంతో నిర్మాతలకు కాస్త కలిసొచ్చింది.

చంద్రముఖి సినిమాకున్న క్రేజ్‌తో సీక్వెల్ కోసం నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ ధరకు డిజిటల్ హక్కులను దక్కించుకుంది.



## సుకుమార్, అల్లుఅర్జున్

# సీక్వెల్‌లో ఒకటే కాదు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈరోజు 'పుష్ప'లో పుష్పరాజ్ పాత్ర చేసినందుకు గాను రాష్ట్రపతి నుండి ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకోనున్నారు. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. 'పుష్ప' సినిమాకి సీక్వెల్ గా 'పుష్ప 2'కూడా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండో పార్టు వచ్చే సంవత్సరం ఆగస్ట్ 15న విడుదల అవుతుందని ముందుగానే ప్రకటించారు. ఇదిలా ఉండగా, దర్శకుడు సుకుమార్, కథానాయకుడు అల్లు అర్జున్ ఈ సినిమా గురించి ఒక సెన్సేషనల్ నిర్ణయం తీసుకున్నట్టుగా ఒక వార్త



వినపడుతుంది. అదేంటి అంటే ఈ సినిమా రెండు పార్టులతోటే కాదు, 'పుష్ప 3' మూడో పార్టు కూడా ఉంటుంది అని. ఈ కథని చెప్పాలంటే రెండు పార్టులు సరిపోవు, అందుకని మూడో పార్టు కూడా తీయబోతున్నాం అని రెండో పార్టు చివర్లో చెప్తారు అని తెలిసింది. అయితే ఈ మూడో పార్టు మాత్రం వెంటనే ఉండదు అని అంటున్నారు. ఎందుకంటే 'పుష్ప 2' తరువాత అల్లు అర్జున్ వేరే సినిమాలు ఒకటి రెండు చేసి, ఆ తరువాత మూడో పార్టుకు రావచ్చు అని తెలిసింది. సుకుమార్ కూడా వేరే వాళ్ళతో ఒక సినిమా చేసాక మళ్ళీ తరువాత 'పుష్ప 3' కోసం వస్తారు అని తెలిసింది. ఈ కథలో చాలా లోతు ఉందని, అందుకని ఎన్ని పార్ధులైన తీయొచ్చు అని, ఇప్పుడు చాలా సినిమాలు మూడు పార్టులుగా కూడా తీస్తున్నారు, అందుకని 'పుష్ప 3' కూడా ముందు ముందు ఉంటుందని వార్తలు వస్తున్నాయి.

# బిగ్‌బాస్ సీజన్-7లో అతడినే విన్నర్‌గా ప్రకటిస్తారా..?



బిగ్‌బాస్ సీజన్-7 చెప్పినట్లు ఉల్టా -పుల్టాగా సాగుతోంది. ఇంట్లో ఉన్న సభ్యుల్లో కొందరు మాత్రమే ఆట సరిగ్గా ఆడుతున్నారు. కొందరు తూతూ మంత్రంగానే లాగిస్తున్నారు. మైండ్‌గేమ్ ఆడేవాళ్లల్లో శివాజీ ఒకరు. తనకంటే ఒక ఫ్యాన బేస్ క్రియేట్ చేసుకున్నాడు. బిగ్‌బాస్ సీజన్-7 చెప్పినట్లు ఉల్టా -పుల్టాగా సాగుతోంది. ఇంట్లో ఉన్న సభ్యుల్లో కొందరు మాత్రమే ఆట సరిగ్గా ఆడుతున్నారు. కొందరు తూతూ మంత్రంగానే లాగిస్తున్నారు. మైండ్‌గేమ్ ఆడేవాళ్లల్లో శివాజీ ఒకరు. తనకంటే ఒక ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్నాడు. అయితే ఇంట్లో టాప్ కంటెస్టెంట్స్‌లో ఒకడిగా ఉన్న శివాజీని బయటకు పంపారు. అదో పెద్ద సంచలనంగా మారింది. ఇదంతా అయ్యాక సోమవారం జరిగిన ఎపిసోడ్‌లో బిగ్‌బాస్ శివాజీని కన్ఫెషన్ రూమ్‌లోకి పిలిచి చెయ్యి ఎలా ఉందో అడిగారు. కొంత ఇబ్బందిగానే ఉందని శివాజీ సమాధానమిచ్చారు. దీంతో బిగ్ బాస్ 'శివాజి.. మీరు వైద్య పరీక్షల కోసం బయటకు రావాల్సి ఉంటుంది. స్కానింగ్ అయిన తర్వాత మళ్లీ లోపలికి పంపుతాము. ఈ విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పి బయటకు రండి' అని చెప్పాడు బిగ్‌బాస్. దాంతో శివాజీ కంటెస్టెంట్స్ అందరినీ గార్డెన్లోకి పిలిచి 'నేను వెళ్లొస్తాను' అంటూ మెయిన్ గేట్ వైపు వెళ్లాడు. దీంతో అక్కడున్న వాళ్లంతా ఆయన ఎలిమినేట్ అవుతున్నాడని అనుకుని కన్నీరుమున్నీరయ్యారు. అప్పుడు శివాజీ అసలు విషయం చెప్పాడు. అయినా ఎవరూ నమ్మలేదు. ప్రశాంత్, యావర్ విపరీతంగా ఏడ్చారు. శివాజీ వెళ్లిన కాసేపటికి స్టోర్‌రూమ్‌లో బెల్ మోగింది. కాఫీ పొడర్‌ను పంపించారు. అది చూసిన అమర్‌దీప్ 'కాఫీ పంపించారు అంటే శివాజి అన్న మళ్లీ వస్తున్నారు' అని అర్థం అన్నాడు. దీంతో అందరూ సంతోషపడ్డారు. ఆ కాసేపటికే శివాజి హౌస్‌లోకి అడుగు పెట్టాడు. బిగ్ బాస్ కాఫీ పొడర్ పంపించడంతో శివాజి సర్‌ప్రైజ్ ఫీల్ అయ్యాడు. అనంతరం కెప్టెన్ ప్రిన్స్ యావర్‌ను తనకు సహాయం చేయడం కోసం ఇద్దరు డిప్యూటీలను ఎంపిక చేసుకోవాలని బిగ్‌బాస్ చెప్పాడు. అతను శివాజీ సందీప్‌లను ఎంచుకున్నాడు. వాళ్లిద్దరికి కూడా కెప్టెన్‌కు లభించిన ఇమ్యూనిటీ మినహా అన్ని సదుపాయాలు ఉంటాయని వివరించాడు. ఇలా హౌస్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన శివాజికి బిగ్ బాస్ కాఫీని, యావర్ డిప్యూటీ పవర్‌ను ఇచ్చారు. శివాజీ పట్ల బిగ్ బాస్ చూపిస్తున్న ప్రేమను చూసిన కొందరు తప్పుబడుతున్నారు. అతడికి కాఫీ అంటే ఇష్టం అని లగ్జరీ బడ్జెట్‌లో కాకుండా స్పెషల్‌గా పంపించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలాగే ఉంటే శివాజీనే విన్నర్‌గా ప్రకటిసారేమో అంటూ సోషల్ మీడియాలో పోస్టలు పెడుతున్నారు. ఏదేమైనా శివాజీ బయటకు వెళ్లడం, రావడం మాత్రం హైప్ క్రియేట్ చేసింది. అతనిని కాఫీ ఇస్తూ, లగ్జరీగా చూసుకోవడాన్ని కొందరు సహించలేకపోతున్నారు. ఇదంతా జరిగి రెండు రోజులు అవుతున్నా నెటిజన్లు మాత్రం శివాజీ టాపిక్‌ను వదలడం లేదు.

## గోల గోల చేస్తున్న గొల్ల ముత్యాలు భావి

# అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు
- న్యాక్ ఇంజనీర్లు డ్యూటీ చేస్తున్నారా.? లంచాలతో సర్దుకుపోతున్నారా.?



**నాచారం(ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం లోని కాప్రా సర్కిల్ పరిధిలో నాచారం డివిజన్ నందు అక్రమ నిర్మాణాలపై అక్రమార్కులు దృష్టి సారించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణపై దృష్టిసారించగా



కొంతమంది అత్యుత్సాహవంతులు ఇదే సమయమని ఈ సమయంలో అక్రమ నిర్మాణా లకు తెరలేపారు. అనుమతి లేకుండా కొన్ని నిర్మాణాలు, అక్రమ నిర్మాణాలతో మరికొన్ని నిర్మాణాలు ఇలా అక్రమ నిర్మాణాలు భారీగా జరుగుతున్నాయి. నాచారం డివిజన్ లోని గొల్లముత్యాలు బావి కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది. అందరి దృష్టి ఎన్నికలపై ఉంటుందని అక్రమ నిర్మాణదారులు నిర్మాణ పనులు జోరుగా సాగిస్తున్నారు. అదనపు అంతస్తులు వేయడమే కాకుండా స్టిల్ట్ స్థలంలో గదుల నిర్మాణాలు, కమర్షియల్ షట్టర్ల నిర్మాణాలు చేపడుతున్నారు. జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ నాచారండివిజన్ పరిధిలో గత నెల రోజులుగా జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.




ముఖ్యంగా కొత్తగా ఏర్పడిన గొల్ల ముత్యాలు బావి లేఅవుట్లో ఇప్పటికే పలు నిర్మాణాలు జిహెచ్ఎంసి అనుమతికి విరుద్ధంగా జరుగగా, మరికొన్ని అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా కొనసాగు తున్నాయి. కాలనీలో చుట్టుపక్కల ఉండే కొందరు బ్రోకర్లుగా





అవతారమెత్తారు. వారి సహాయంతో అక్రమ నిర్మాణదారులు



యధేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. నిర్మాణాల వద్దకు ఎవరు వచ్చినా మేం చూసుకుంటాం మా పేరు చెప్పండి అంటూ కొందరు దళారులు అక్రమ నిర్మాణ దారుల వద్ద పెద్ద ఎత్తున ముడుపులు పుచ్చుకుని అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు. నాచారం డివిజన్ పరిధిలోని విఎస్టి కాలనీ, భవానీనగర్ కార్తికేయనగర్ లో కూడా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎప్పటిలాగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుం టారో లేక అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తారో వేచి చూడాల్సిందే.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా జగదీశ్వర్ గౌడ్.?

- కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి
- గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేసిన జగదీశ్వర్ గౌడ్
- శేర్లింగంపల్లి నియోజకవర్గం లో నువ్వా నేనా అన్నట్టుంది పోటీ

**హైదరాబాద్ (సిటీ బ్యూరో- ప్రశ్న న్యూస్)**

రాష్ట్రంలోని అతిపెద్ద నియోజకవర్గమైన శేర్లింగంపల్లి నియోజకవర్గంలో దాదాపు ఏడు లక్షల ఓట్లు కలవు. 2014 లో టిడిపి నుండి గాంధీ గెలిచి టీఆర్ఎస్లోకి చేరడం జరిగింది తిరిగి 2019లో టిఆర్ఎస్ నుండి గెలవడం జరిగింది. ముచ్చటగా మూడోసారి గెలుపొంది. హ్యాట్రిక్సాధించాలన్న ఆయన కోరిక. అయితే 15 సంవత్సరాలుగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న జగదీశ్వర్ గౌడ్ మూడు పర్యాయాలు కార్పొరేటర్ గా తన సతీమణి రెండు పర్యాయాలు కార్పొరేటర్ గెలిచారు. మొదట కాంగ్రెస్ నుండి గెలిచినప్పటికీ గడచిన 2 సార్లు ఇద్దరు టీఆర్ఎస్ లకు చేరి కార్పొరేటర్ గా గెలుపొందారు. బీసీ నాయకునిగా తెలంగాణలో మంచి పేరున్న జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ లో చేరడంతో శేర్లింగంపల్లి రాజకీయం రసవత్తంగా మారాయి. బిజెపి నుండి ఇంకా అభ్యర్థి ఖరారు కాకపోవడం ఇప్పుడు గాంధీకి బీఫామ్ బీఆర్ఎస్ నుంచి రావడం కాంగ్రెస్ లోకి జగదీశ్వర్ గౌడ్ చేరడం వంటి పరిస్థితులు రాజకీయ రసవత్తరంగా తయారైంది. స్థానిక నల్లగండ్లకు చెందిన జగదీశ్వర్ గౌడ్ అందరికీ సుపరిచితంగా ఉంటూ అందరిని కలుపుకొని వెళ్లే మనస్తత్వం కలిగిన వ్యక్తి అని ప్రజలు భావిస్తున్నారు. అయితే అత్యధిక ఆదాయం కలిగిన హైటెక్ సిటీ ప్రాంతం కావడంతో రాష్ట్రంలోని నాయకుల చూపంత ఈ శేర్లింగంపల్లి వైపే చూస్తూ ఉన్నారు. గెలుపు ఓటమిల ఎలా ఉన్నప్పటికీ త్రికోణ పోటీగా ఉండచ్చని ప్రజలు భావిస్తున్నారు.



గతకొన్ని రోజులుగా ఊగిసలాడిన జగదీశ్వర్ గౌడ్ ఎట్టికేలకు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కలిగింది. జగదీశ్వర్ గౌడ్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే రానున్న ఎన్నికల్లో నువ్వా నేనా అనే చందంగా తయారైంది. కాంగ్రెస్



టికెట్ తనకే వస్తుంది అన్న ధీమాతో మరికొందరు నాయకులు పనిచేస్తున్నారు. ఇప్పుడు జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ లో చేరడంతో వారి ఆశలు నెరవేరకపోవచ్చు అని ప్రజలు అంటున్నారు. అదేవిధంగా బిజెపి నుండి రవికుమార్ యాదవ్ గజ్జల యోగానంద మొవ్వసత్యనారాయణ పార్టీ టికెట్ కోసం ఆశిస్తున్నారు. ఈ రెండు పార్టీల్లో టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## సైదప్ప బస్తీలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ సైదప్ప బస్తీలో గల ప్రభుత్వ భూమిలో ఇటీవల అక్రమంగా వెలిసిన బేస్‌మెంట్‌లు, కాంపౌండ్‌వాల్ నిర్మాణాలను బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు మంగళవారం బాచుపల్లి ఆర్ఐ సమక్షంలో సిబ్బందిచే కూల్చివేతలు చేపట్టారు. ఎవరైనా ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి డబుల్ హ్యాట్రిక్ కొడతారా.?

- భట్టి విక్రమార్క ఫోర్ కొట్టేస్తారా.?






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ డబుల్ హ్యాట్రిక్ కన్నేస్తే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాలుగోసారి విజయం సాధించేందుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు స్థానాలకు అబ్యర్థులను ప్రకటించింది కాంగ్రెస్. మధిర నియెజకవర్గంలో కాంగ్రెస్ తరపున సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ తరపున లింగాల కమల్‌రాజ్ పోటీ పడుతున్నారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో గెలుపొందారు.

నాలుగోసారి అదే నియోజకవర్గం నుంచి మల్లు భట్టి విక్రమార్క బరిలోకి దిగారు. భద్రాచలం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య హస్తం పార్టీ నుంచి, తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగుతున్నారు. పొదెం వీరయ్య 1999, 2004 ములుగు నుంచి, 2018లో కాంగ్రెస్ తరపున గెలుపొందారు.

### నల్గొండలో ఎమ్మెల్యే కంచర్ల వర్సెస్ ఎంపీ కోమటిరెడ్డి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 7 సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. నల్గొండలో కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కంచర్ల భూపాల్‌రెడ్డి ఢీ కొట్టబోతున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 1999, 2004, 2014 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందారు. నకిరేకల్ స్థానంలో కాంగ్రెస్ నుంచి వేముల వీరేశం, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ పోటీ చేస్తున్నారు.

2014, 2018 ఎన్నికల్లో గ్యాదరి కిశోర్ గెలుపొందారు. ఆలేరు నియోజకవర్గంలో హస్తం పార్టీ నుంచి బీర్ల ఐలయ్య, అధికార పార్టీ తరపున గొంగిడి సునీత బరిలోకి దిగుతున్నారు. గొంగిడి సునీతారెడ్డి 2014, 2018 ఎన్నికల్లో గెలుపొందారు.

### ఐదుసార్లు గెలిచిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్‌లో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సిట్టింగ్ ఎమ్మెల్యే సైదిరెడ్డి బీఆర్ఎస్ తరపున ఢీకొట్టబోతున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వైఎస్ కేబినెట్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పని చేశారు. 1999, 2004 కోదాడ నుంచి, హుజుర్ నగర్ నుంచి 2009, 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచారు

. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాగార్జున సాగర్ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు కుందూరు జయవీర్ కాంగ్రెస్ నుంచి, సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భరత్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు. జానారెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇద్దరు కొడుకులు తరఖాస్తు చేసుకున్నా, జైవీర్ కు మాత్రమే కాంగ్రెస్ సీటు కేటాయించింది. కోదాడ స్థానంలో కాంగ్రెస్ తరపున పద్మావతి రెడ్డి, బీఆర్ఎస్ నుంచి బొల్లం మల్లయ్య యాదవ్ తలపడుతున్నారు.

### కడియం ఈసారైనా గెలుస్తారా.?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ నుంచి సింగాపురం ఇందిర, బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి కడియం శ్రీహరి తలపడుత్నారు. నర్సంపేట స్థానంలో దొంతి మాధవ్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి, పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు. భూపాలపల్లిలో కాంగ్రెస్ నుంచి గండ్ర సత్యనారాయణ రావు, అధికార పార్టీ నుంచి గండ్ర వెంకటరమణారెడ్డి బరిలోకి దిగారు. 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన గండ్ర, బీఆర్ఎస్ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారి పై గెలుపొందాడు.

2014లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి సిరికొండ మధుసూదనాచారి చేతిలో 7,216 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన మధుసూదనాచారిపై గెలుపొందాడు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. ములుగులో కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్క, బీఆర్ఎస్ నుంచి నాగజ్యోతి పోటీ చేస్తున్నారు. 2009, 2018 ఎన్నికల్లో అనుసూయ గెలుపొందారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588